ఆదివారం
ప్రజాశక్తి
ఆగస్టు 31, 2003

పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

విఘ్నేశ్వర రూప శిల్పికి
బతుకంతా విఘ్నాలే !

హ్యాపీ బర్త్‌డే

(31-8-2003 నుండి 6-9-2003వరకు)

ఎం. అజయ్‌కుమార్
4సం॥,ఆగస్టు-1999
పుష్పలత- యాదయ్య
ధర్మన్నగూడ- రంగారెడ్డి



కె. సింధూర
1సం॥, ఆగస్టు-2002
మమత- ప్రవీణ్
సిద్ధార్థనగర్-గుంటూరు

జి. స్వామినాథ్
ఆగస్టు-31
మణి-శ్రీనివాస్
మల్కిపురం-తూ॥గో॥

ఎం. కార్తిక్
ఆగస్టు
కుమారి-రాములు
కోదాడ-నల్లగొండ

ముభిన్ బేగం
8సం॥, 31.8.1995
గౌసియాబేగం-జబ్బార్
గాంధీనగర్- మ॥ నగర్

సాయి ధరణి
2సం॥, ఆగస్టు-2001
హైమ మాధవి-దివాకర్
కృష్ణాజిల్లా

ఎం. ఆమని
3సం॥, 31.8.2000
పుష్పలత- వెంకట్‌రాములు
రావులపల్లి- రంగారెడ్డి

తేజస్వి
5సం॥, ఆగస్టు-1998
భవాని- దయాకర్
నెల్లూరు

ఆర్. మిన్ను
2సం॥, 31.8.2001
రజని-రామకృష్ణ రాజు
కాకినాడ-తూ॥గో॥



ఎం.రంజిత్‌కుమార్
సుగుణ-రవీందర్
కండ్లపల్లి-రంగారెడ్డి

ఎన్. సౌజన్య
ఆగస్టు-31
సూర్యకుమారి- ఈశ్వరరావు
సూర్యానగర్- విశాఖ

రుచిత
3సం॥, 1.9.2000
రజిత- కుమారస్వామి
మహబూబాబాద్- వరంగల్

సిహెచ్. జ్యోత్స్న
2సం॥, ఆగస్టు-2001
పద్మావతి- సూర్యనారాయణ
శాంతినగర్ కాలనీ- శ్రీకాకుళం

జి. సంకీర్తన
1సం॥, 2.9.2002
మేఘమాల- రాంచందర్
మల్కాజ్‌గిరి- హైదరాబాద్

సాహిత్
2సం॥, 2.9.2001
ఉషారాణి-నాగేశ్వరరావు
దేవునల్తాడ-శ్రీకాకుళం

బి. తేజశ్రీ
2సం॥, 3.9.2001
యాదమ్మ-రాములు
నాగిల్లా-మహబూబ్‌నగర్

పృథ్విరాజ్
6సం॥, 3.9.1997
శరణ్య-నాగేశ్వర్
భూపాలపల్లి- వరంగల్

సిహెచ్. సుభాషిణి(సుబ్బు)
2సం॥, 4.9.2001
నర్సు- సంజయ్‌మిత్ర
సీతానగరం- ఖమ్మం



స్వాతి-శృతి
(6 సం॥ 4.9.1999)
అరుణ- లెనిన్‌బాబు
ఆకివీడు

శిరోద్కర్‌సేన్
1సం॥, 5.9.2001
బాలమణి- రమేష్
అక్కారం -మహబూబ్‌నగర్

ఎం. ప్రశాంతి
సెప్టెంబర్-6
పుష్పవతి-శ్రీనివాసరావు
మొగల్రాజపురం-విజయవాడ

మనలో మాట

వినాయక చవితి

వినాయక చవితి మళ్లీ వచ్చేసింది

అలాంటి ఇలాంటి పండుగ కాదిది. అదరకొట్టేసే పండుగ. నడివీధుల్లో మండపాలు. వన్నెలీనే విగ్రహాలు, పూజలు, హోరెత్తే పాటలు. కొండకచోట రికార్డింగ్ డాన్సులు, చందాలు - దందాలు. వారం పది రోజుల పాటు ఒకటే హడావిడి. భక్తిమాట ఎలా ఉన్నా రక్తికి మాత్రం కొదవలేదు. మహానుభావుడు బాల గంగాధర్ తిలక్ వినాయకుణ్ణి జనంలోకి తెచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను కూడగట్టడానికి ఆయన ఈ అస్త్రం ప్రయోగించారు. దేశభక్తిని చాటడానికి దైవభక్తిని ఉపయోగించారు. తెల్లాడు వెళ్లిపోయేడు. దేశభక్తి ఎటుపోయిందో తెలియదు. దైవభక్తి మిగిలిపోయింది. షార్టుకట్‌లో అధికారానికి దైవభక్తి ఇప్పుడు పనికొస్తోంది. షార్ట్‌కట్ సూత్రంపై వినాయకుడి మీదే ఒక కథ ఉంది.

ఒకరోజు శివపార్వతులు కైలాసంలో తాపీగా కూర్చొని ఉన్నారట. తమ పిల్లల తెలివి తేటలను పరీక్షిద్దామనుకొన్నారట. వినాయకుణ్ణి, కుమారస్వామిని పిలిచి ఒకసారి భూమిచుట్టూ ప్రదక్షిణ చేసి రమ్మనారట. ఎవరు ముందొస్తారో చూద్దాం అన్నారట. కుమారస్వామి ఆలస్యం చేయకుండా బయల్దేరాడు. భూమండలం చుట్టూ యాత్ర మొదలెట్టాడు. వినాయకుడు ఆ పని చేయలేదు. శివపార్వతుల చుట్టూ ప్రదక్షిణ చేశాడు. తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణ చేస్తే భూమిచుట్టూ ప్రదక్షిణ చేసినంత పుణ్యం అంటూ సెంటిమెంటల్ డైలాగ్ కొట్టేశాడు. భోళాశంకరుల వారు మహదానంద పడిపోయేరు. శభాష్... తెలివైన వాడివి అంటూ సర్టిఫికెట్ ఇచ్చేరు. పాపం ఆపసోపాలు పడ్తూ భూమిని చుట్టేసి వచ్చిన కుమారస్వామికి వినాయకుడిని చూసి తెలివి తెచ్చుకొమ్మని సలహా ఇచ్చారు.

సూక్ష్మంలో మోక్షం. కడుపులో చల్ల కదలకుండా కార్యం సాధించడమంటే అదే. ఈ విషయాల్లో మానవులు మరీ తెలివైనవారు. వినాయకుడినే వీధుల్లోకి ఈడ్చుకొచ్చారు. రాబడికి, రాజకీయ పలుకుబడికి గణనాయకుడిని కొలువు తీర్చారు. నిమజ్జన కార్యక్రమాన్ని సామూహికం చేసేశారు. సాధారణ జనానికి సమస్యలు సృష్టించారు. రోడ్లపైన వేనకువేల వినాయకుల యాత్ర. అంత మంది వినాయకులను, మహాకాయులను ఏటేటా మింగలేక హుస్సేన్‌సాగర్ వేదన. బందోబస్తు చేయలేక పోలీసుల యాతన. నిమ్మజ్జనం సందర్భంగా ఎక్కడ ఏమవుతుందోనని అందరికీ టెన్షన్. ఒకవైపు హైటెక్ ఐమాక్సు. మరోవైపు ప్రతిఏటా వందలు, వేల లారీల మట్టితో హుస్సేన్‌సాగర్‌ను నింపేసే న్యూసెన్స్. హుస్సేన్‌సాగర్ చుట్టూ ఖరీదయిన షోకులు చేస్తున్న ప్రభుత్వం చెరువు ఉనికికే ప్రమాదం ముంచుకొస్తున్నా ఉలకదు, పలకదు. సందట్లో సడేమియాలా కాషాయ టోపీలు సరేసరి. గణనాథుడి పేర మతోన్మాద ప్రచారం. ముక్కోటి దేవుళ్లకీ తామే పరమ భక్తులన్నట్లు ఫోజు, ఇక ఈసారి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీని ఆహ్వానిస్తారట. ఆయనొస్తేగానీ కుంకుమ ఎర్రబడదట. మోడీ వస్తే అతనికి బేడీలు తప్పవని హైదరాబాదు కొత్వాలు ధైర్యంగానే ప్రకటించేశారు. ఆయన రావడం పోలీసులు బేడీలు వేయడం, లేదా మాట తప్పడం ఈ గొడవంతా ఎందుకుగానీ.. పార్వతి తనయా.. అలాంటి వాళ్లను రానివ్వకుండా చూడు తండ్రీ, కావాలంటే కాసిన్ని కుడుములు ఎక్కువ పెట్తాం అని మొక్కుకొంటే ఎలా ఉంటుందంటారు!

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం	. . . 2
ఆరోగ్యం	. . . 4
కవర్‌స్టోరీ	. . . 5
జీవనశైలి	. . . 8
గేయలహరి	. . . 9
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
కచేరి	. . . 14
ఇంతిసంగతులు	. . . 15
క్రీడారంగం	. . . 17
కథ	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
పలుకుబడి	24

ఇంకా...

అలవాట్లకు అనుకరణే ఆయువు

బాలవికాసం . . . 10



అందాలుచిందే నాగార్జునసాగర్

టూరిస్ట్‌గైడ్ . . . 16



'కళాధర్' మరో ప్రపంచ రికార్డు

కళాసాహితి . . . 20

అనాథలం కాదు మేము...

రియల్ స్టోరీ . . . 22

కార్టూన్ కదంబం


ఈఏడాది ఇంతకంటే.. మరేం ఇచ్చుకోలేను స్వామి!

ఇంటి దొంగను.. ఈశ్వరుడైనా.. పట్టలేడుటకదా..సార్!!
మద్యం నిందితులని పట్టుకుంటే లక్ష
—ప్రభుత్వం

అడుక్కోవ-డానికి వేళా పాలా లేదా.. పోవయ్యా!
'ఇంటింటికి దానం' ప్రచారం

మేము పూర్తిగా 'స్వదేశీ' వాదులం!!
కానీ.. 'విదేశీ' పానీయాలను ప్రేమిస్తాం!!

ఇక అంతా మంచినీళ్ళప్రాయమే!

ఇంటర్‌వ్యూకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఇ-మెయిల్ పంపాలంటే ఇంగ్లీష్!
కంప్యూటర్ నేర్చుకోవాలంటే ఇంగ్లీష్!
కాంపిటెటివ్ ఎక్జామ్స్ వ్రాయాలంటే ఇంగ్లీష్!
విదేశాలకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఎక్కడ చూసినా ఇంగ్లీష్.. ఇంగ్లీష్.. ఇంగ్లీష్..

"నేనూ ఎన్నో విధాల ప్రయత్నించి చూసాను. కాని నేను మాత్రం ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాను. ఏదైనా తప్పుగా మాట్లాడేస్తానేమో అని భయంగా వున్నది".

ఇదేనా మీ ప్రాబ్లమ్...? NO PROBLEM !

మీచేత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించటానికి సులభమైన ఫార్ములా కనిపెట్టాం. అవును, **'స్పీచ్ జనరేటింగు ఫార్ములా' SGF™** పద్ధతిలో మేము తయారుచేసిన **స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్** పాఠాలను రోజూ అరగంట చదివి ప్రాక్టీసు చేస్తే చాలు.

వ్యాకరణ దోషం లేకుండా వాక్యాలను రూపొందించి వ్రాయటం నేర్చుకొని ఇంగ్లీషులో తడబడకుండా సరళంగా మాట్లాడటానికి మీవల్ల అవుతుంది. ఇప్పటికే **15** లక్షల మంది ఈ శిక్షణ ద్వారా ఫలితం పొందారు.

ఇంకా ఏంటి ఆలోచిస్తున్నారు?

వెంటనే క్రింద వున్న కూపను పూర్తిచేసి పంపండి. కోర్సు పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి పాఠాలను తీసుకోండి.

ప్రతిరోజూ అరగంట పాఠాలు చదివి ప్రాక్టీసు చెయ్యండి, ఇంగ్లీషులో గడగడమని మాట్లాడండి.

ఇదిగో కూపన్

Yes, నేను అరగంట సమయం కేటాయించి ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశిస్తున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా వెంటనే పంపండి. పోస్టుమేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి తీసుకుంటాను.

పేరు: ....

చిరునామా: ....

....

....PIN..................

పాఠాలతో పాటు 416 పేజీల ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఉచితంగా పొందండి.

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T.Nagar, Chennai - 600 017.

PSKT

వివేకానంద ఇన్‌స్టిట్యూట్
స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్
ఇక ఇంగ్లీష్ మంచినీళ్ళప్రాయమే!

06/TEL/03/NAGA

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (•S.R.NAGAR ☎23714330. •MEHDIPATNAM ☎ 55585223. •DILSUKHNAGAR ☎24044352. •KUKATPALLY ☎ 55341431. •VANASTHALI PURAM ☎24122464) •RAJAHMUNDRY ☎2422003. •KHAMMAM ☎227698. •KAKINADA☎2386638. •VIJAYAWADA ☎ 2630053. •THIRUPATI ☎2252878. •CUDDAPAH ☎224445. •KURNOOL ☎228770. •NELLORE ☎2327702. •GUNTUR ☎2238541. •VISAKHAPATNAM☎2738892. •NIZAMABAD☎235767. •BHIMAVARAM☎229125. •KARIMNAGAR☎2234883. •WARANGAL☎ 2578946. •MIRYALGUDA☎230130. •ANANTAPUR.

ఇన్‌ఫ్లూయంజి వైరస్ వల్ల సంభవించే వ్యాధినే ఫ్లూ ఫీవర్‌గా పేర్కొంటారు. ఇన్‌ఫ్లూయంజా వైరస్‌లలో ఎ, బి, సి రకాలున్నాయి. వీటిని 1933వ సంవత్సరంలో డా॥ స్మిత అనే వైద్యశాస్త్రవేత్త గుర్తించారు. తర్వాత డా॥ అండ్రార్స్, డా॥ లైడిలా అనే శాస్త్రవేత్తలు ఈ వైరస్‌లపై పరిశోధనలు జరిపారు. ఇన్‌ఫ్లూయంజా వైరస్ 80-120 నానోమీటర్ల పరిమాణంలో ఉంటుంది. తరచు ఆకృతిని, జెనిటిక్ పదార్థాన్ని మార్చుకుంటుంది. దీనినే "ప్లియోమార్ఫిజమ్" అంటారు. ఈ వైరస్ కలిగిన వ్యక్తుల నుండి వైరస్ ఇతరులకు వ్యాప్తి చెందుతుంది.



ఫ్లూ జ్వరం

శ్వాసనాళం ద్వారా (రెస్పిరేటరీ ట్రాక్ట్) శరీరంలో ప్రవేశిస్తుంది. వైరస్ కలిగిన వ్యక్తులు తుమ్మడం, దగ్గడం వల్ల వెలువడే లాలాజల తుంపరలలో వైరస్ ఉండి పక్కనున్న వారికి సోకుతుంది. వైరస్ శరీరంలో ప్రవేశించిన 1 నుండి 3 రోజులలో ఫ్లూ లక్షణాలు బయట పడతాయి. దీనిని ముఖ్యంగా ఊర్ధ్వ భాగ శ్వాస నాళ వ్యాధిగా పేర్కొనవచ్చు. వైరస్ ఆయా భాగాలలో ఇన్‌ఫ్లమేషన్‌కు గురి చేస్తుంది. ఫలితంగా అనేక వ్యాధి లక్షణాలు బయటపడతాయి. ఈ లక్షణాలు కూడా సడన్‌గా ప్రారంభమవుతాయి. వాటిలో ముఖ్యమైనవి తొలుత జ్వరం వచ్చినట్టుంటుంది. తర్వాత తలనొప్పి ప్రారంభమవుతుంది. ఒళ్ళునొప్పులుంటాయి. ముక్కు వెంట నీరు కారుతుంది. కళ్ళు మండుతాయి. చలి ఉంటుంది. దగ్గు వస్తుంది. కండరాల నొప్పులుంటాయి. గొంతునొప్పి ఉంటుంది. నోరు అంతా చేదుగా ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది. ఏ పనీ చేయబుద్ధి కాదు. చిన్న పిల్లల్లో కడుపునొప్పికి కూడా కారణం కావచ్చు. వాంతులు కూడా కావచ్చు.

నిర్థారణ పరీక్షలు

రక్తంలో రూపొందించిన యాంటిబాడీ, యాంటిజెన్‌లను గుర్తించడం ద్వారా వ్యాధిని నిర్థారించవచ్చు. వైరస్ కల్చర్, పి.సి.ఆర్. పరీక్షలు కూడా వైరస్ ఉనికిని గుర్తించేందుకు ఉపయోగపడతాయి.

చికిత్స

ఫ్లూఫీవర్స్‌కు ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏమీ లేదు. సింప్టమాటిక్ చికిత్స చేయాలి. మరీ తీవ్రరూపం దాల్చిన వ్యక్తులకు కొన్ని యాంటి వైరల్ మందులు వాడడం జరుగుతోంది. సాధారణంగా వారం రోజుల్లో ఫ్లూదానంతట అదే తగ్గిపోతుంది. బెడ్‌రెస్ట్ అవసరమవుతుంది.

కాంప్లికేషన్‌లు ప్రమాదకరమైనవి

ఇనఫ్లూయంజా వైరస్ చాలా అరుదుగా తీవ్రమైన న్యూమోనియాకు కారణమవుతుంది. ఈ కాంప్లికేషన్‌కు గురైన వారిలో మరణాల రేటు అధికంగా ఉంటుంది. పోషకాహార లోపం గల పిల్లల్లో ఇది ఎక్కువగా వస్తుంది. వైరల్ వ్యాధికి గురైన వారిలో బ్యాక్టీరియా ప్రవేశించి క్లాంప్లికేషన్‌లు సృష్టిస్తాయి. దీనివల్ల కూడా న్యూమోనియా వస్తుంది. ఇది బాక్టీరియల్ సెకండరీ ఇన్‌ఫెక్షన్ వల్ల సంభవిస్తుంది. అరుదుగా గుండెపై కూడా వైరస్ ప్రభావం చూపవచ్చు. గుండెపొరలను వ్యాధికి గురి చేయడం ద్వారా పరికార్డైటిస్‌కు, మయోకార్డైటిస్‌కు కారణమవుతుంది. అలానే మెదడుపై కూడా



ప్రభావం చూపి ఎన్‌సెఫలైటిస్‌కు కారణం కావచ్చును. చాలా అరుదుగా సైనుసైటిస్‌కు, బ్రాంకైటిస్‌కు కారణమవుతుంది. ఏది ఏమైనా ఇన్‌ఫ్లూయంజా వైరస్ సాధారణంగా ప్రాణాంతకమైనది కాదు. అయితే తీవ్రమైన కాంప్లికేషన్‌లకు దారి తీసి ప్రాణంతకం కాగలదన్న విషయాన్ని మర్చిపోకూడదు. వ్యాక్సిన్ ఉంది. కాని అది అందరికీ అందుబాటులో లేదు. ఏ ఏ ఇన్‌ఫ్లూయంజా వైరస్ రకాలకు పని చేస్తుందో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది. ●

ఆరోగ్య సలహాల కోసం ప్రశ్నలు పంపండి

చిరునామా :

సంపాదకులు, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్‌నెం. 1,
అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

విఘ్నేశ్వర రూప శిల్పికి బతుకంతా విఘ్నాలే!

లోక సంచారం చేస్తున్న నారదమునికి ఆంధ్రప్రదేశ్ రాజధాని మీదగా పోతూ ఓ దృశ్యం చూడగానే బుర్రలో తళుక్కున మెరిసిందో ఆలోచన. లిటిగేషన్ పెట్టటానికి అవకాశం దొరికిందని సంతోషిస్తూ... బోళా శంకరుడి దగ్గరకు వెళ్ళాడు.

స్వామీ... ధూల్‌పేటలో పార్వతీదేవి విశ్వరూపం చూపిస్తోందని చెవినేసి చల్లగా జారుకున్నాడు. శ్మశానంలో బూడిద పూసుకొని ప్రశాంతంగా కూర్చున్న ఆయనగారేమో మళ్ళీ ఏం ముంచుకొస్తోందోననే భయంతో, త్రిశూలాన్ని చేతబట్టి పెద్దపెద్ద అంగలేసుకుంటూ వచ్చాడు. అక్కడ ఆయనకు కంటపడిన దృశ్యం...

అటువంటి ధూల్‌పేటకు మిమ్మల్ని తీసుకుపోతున్నాను. ఇది ఆంధ్రరాష్ట్ర రాజధాని హైదరాబాద్ పాతబస్తీ. ధూల్‌పేట పేరు వింటే భాగ్యనగర వాసులకు రెండే రెండు అంశాలు గుర్తొస్తాయి. ఒకటి గణేష్ విగ్రహాలు, రెండోది గుడుంబా. ఇక్కడి వ్యక్తుల చేతులు దేవతా విగ్రహాలు చేయడంలో ఎంత నైపుణ్యం చూపిస్తాయో, గుడుంబా తయారు చేయడంలో కూడా అంత పరిపక్వతను ప్రదర్శిస్తాయి. కళ్ళల్లో చురుకుదనం, మాటల్లో కరుకుదనం ఇక్కడ తప్పటడుగులు వేసే చిన్నారులకుకూడా అబ్బుతుంది. అదేమంటే తాతల తరాలు ఔరంగజేబు దగ్గర సైన్యంలో పనిచేసిన వారు కావటమే అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇక్కడి వాళ్ళు చాలా కరోడాగా ఉంటారు. వీళ్ళల్లో భక్తిభావన ఎక్కువ. పురుషులు సైతం నుదుట బొట్టులేందే ఇంట్లో నుండి బయటకురారు. ఇరుకు గల్లీలు, ఏ గల్లీ ఎక్కడ ముగుస్తుందో ఎవరికీ అంతుపట్టదు. తాగి రోడ్ల మీద దొర్లాడేవాళ్ళు ప్రతి గల్లీలోనూ కనిపిస్తారు. ఎంత డబ్బు సంపాదించినా గుడుంబా గుండంలోనే పోస్తుంటారు. కుటుంబ నియంత్రణ పాటించరు. నాలుగు సంవత్సరాల వయసున్న పిల్లలతో కూడా ఏదో ఒక పనిచేయిస్తారు.

ఇక్కడ నాలుగు వేల మందికి ఇదే వృత్తి, ప్రవృత్తి. మనం కోరుకున్న మోడల్స్‌లో విగ్రహం కావాలంటే రెండు నెలల ముందుగా ఆర్డరిస్తే తయారు చేస్తారు. కర్నూల్, నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇక్కడి నుండే గణేష్ విగ్రహాలు వెళతాయి. అందుకే లారీలు, ట్రక్కుల్లో విగ్రహాలను లోడ్‌చేసేవాళ్ళతో వీధులన్నీ హడావుడిగా ఉంటాయి. ఇక్కడివారు 14 అడుగుల ఎత్తున్న వినాయకుని విగ్రహాలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. వీటి వలన ట్రాన్స్‌పోర్టులో ఇబ్బంది ఉండదు. పైగా విగ్రహాలు విద్యుత్ తీగలకు తాకుతాయనే భయం ఉండదట. సిటీకి ఎన్ని విగ్రహాలు సప్లై చేస్తారో, ఇతరప్రాంతాలకు కూడా అంతకు మించి విగ్రహాలు ఎగుమతి చేస్తారు. ఇప్పుడు ఎల్‌బి నగర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ మరికొన్ని శివారు ప్రాంతాలలో రాజస్తాన్, మహారాష్ట్ర నుండి ఇక్కడకు వచ్చి విగ్రహాలు

రోజుకు వంద... 14 గంటల పని...

ఏడాదికి మూడు నెలలు రాజేందర్‌కు గణేషుని సేవలోనే కాలం గడిచిపోతుంది. అంటే ఇతను గణేసుని భక్తుడుకాదు. వెల్డర్‌గా కాలం గడుపుతున్నాడు. అయితే గణేష్ విగ్రహాలు చేయటంలో చేయి తిరిగినవాడు కావడంతో ఇతనికి నెలకు మూడు వేల రూపాయల జీతం ఇచ్చి రామ్ సింగ్ జీతానికి పెట్టుకున్నాడు. ఉదయం 10 గంటలకు డ్యూటీ ఎక్కితే, దిగేప్పటికి అర్థరాత్రి 12 గంటలు దాటుతుంది. మధ్యలో భోజనానికి గంట టైం ఇస్తారు. చదువుకోవాలనే ఆశ ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఈ ఫీల్డులోకి నెట్టాయంటాడు. తల్లి నాలుగిళ్ళలో పాచిపని చేస్తుంది. తండ్రి ఉన్నా గుడంబా తాగి తిరుగుతుంటాడు. కుటుంబాన్ని పట్టించుకోడు. చెల్లెలు పెళ్ళి చేయాల్సిన బాధ్యత ఇతని నెత్తిమీదే ఉంది. పైగా తన పెళ్ళికి కూడా పైసలు వెనకేసుకోవాలట! అందకే నెలకు 400 రూపాయలకు మించి పాకెట్ మనీ తీసుకోనని చెబుతాడు. సీజన్ లేని రోజుల్లో వెల్డింగ్ షాపులో పనిచేస్తాడు. అక్కడ వారానికి 500 రూపాయలు ఇస్తారు. అంటే నెలకు రెండు వేలకు మించి రావు.

చేస్తున్నారు. గణేష్ విగ్రహాలు తయారు చేసేవారు పెరగడంతో వ్యాపారం దెబ్బతిందని అనుపమ్‌సింగ్ అంటాడు. వినాయక చవితికి గతంలో మాదిరి ప్రజలు చంధాలు ఇవ్వకపోవడంతో వీధికొక విగ్రహం పెట్టే పద్ధతి నీరుగారింది. ఇదికూడా వీరి వ్యాపారం దెబ్బతినటానికి ఒక కారణమట. సిటీలో ఖైరతాబాద్, బేగం బజార్, మహంకాళీ టెంపుల్, లాల్ దర్వాజా, చెప్పల్ బజార్లు భారీ గణేష్ విగ్రహాలకు పేరుమోశాయి. పోటీ పెరగడంతో చెన్నై, పూనేల నుండి ఇక్కడకు కళాకారులను రప్పించి విగ్రహాలను తయారుచేయిస్తున్నారు. ఇవి ఎత్తులోనేకాదు, ఆకృతుల్లోకూడా ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. వీటివల్లకూడా ఆదాయం తగ్గుతుందని జయ సింగ్ ఆందోళన చెందాడు.

నిద్రలో జోగుతున్న చట్టం

అరుణ్ సింగ్ గణేష్ విగ్రహాన్ని ఎలా తయారు చేస్తారో వివరిస్తూ... విగ్రహం తయారుచేయటానికి రెండురోజులు పడితే ఫినిషింగ్‌కు ఎనిమిది రోజులు పడుతుంది. కొబ్బరిపీచు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను కలిపి ముందుగా తయారుచేసుకున్న డై (మూస)లో అమర్చుతారు. రెండు గంటల్లో అది గట్టి పడుతుంది. ఒక్క రోజులో ఆరిపోయి నిండైన గణేష్ రూపాన్నిస్తుంది. మరుసటి రోజు విగ్రహం జాయింట్ల దగ్గర పొడుచుకొచ్చిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను రంపంతో కోస్తారు. అసహ్యగా కనిపించే కొబ్బరి పీచును బ్లోవర్‌తో కాల్చి నుసిచేస్తారు. ఇక్కడి మహిళలు విగ్రహానికి ఉన్న జాయింట్లు, పగుళ్ళను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కవర్ చేస్తారు. అది ఎండిన తరువాత చిన్న పిల్లలు పని ప్రారంభిస్తారు. వాళ్ళు శాండ్ పేపర్‌తో విగ్రహానికున్న ఒంపు సొంపులను నున్నగా చేస్తారు. అపైన కళాకారులు పెయింట్స్‌తో అందంగా రూపుదిద్దుతారు. ఈ ప్రాసెస్ అంతా జరగటానికి పది నుండి పదిహేను రోజులు పడుతుంది. ఇక్కడ గణేష్ విగ్రహాలు తయారుచేయటానికి రాత్రింబవళ్ళు శ్రమిస్తారు. చేసిన విగ్రహాలు వర్షానికి, ఎండకి దెబ్బతినకుండా పైనా, చుట్టూ, పరదాలు కట్టి ఉంచుతారు. పూర్తయిన పెద్ద పెద్ద విగ్రహాలకు పాలథిన్ కవర్లు కప్పి వాటిని కంటికి రెప్పలా కాపాడతారు.

శంకర్ అనే వ్యక్తి 20 అడుగుల గణేష్ విగ్రహాలు తయారుచేయటంలో చేయితిరిగిన వ్యక్తి. రోజుకు అతనికి వంద రూపాయల కూలి ఇస్తారు. ఉదయం 10 గంటలకు విగ్రహాలు తయారుచేసే టెంట్‌లోకి వెళితే, బయటకు వచ్చేటప్పటికి రాత్రి 12 గంటలు దాటుతుంది. ఎక్కువ మంది కుటుంబ సభ్యులు, వారి బంధువులు కావటంతో కార్మిక చట్టాల గురించి పట్టించుకోరు. ఎవరైనా ఆ ప్రస్తావన తెస్తే వారిపై దౌర్జన్యానికి దిగుతారు. అందుకే అక్కడి వారిని గురించి స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా పట్టించుకోవు. మరీ దారుణమైన విషయమేమంటే చిన్నపిల్లలు కూడా అర్ధరాత్రి వరకు పనిచేస్తారు.

ఆ అమ్మాయి పేరు ఆషా. అక్కడి ప్రభుత్వ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతోంది. పండుగల సీజన్‌లో బడికి డుమ్మాకొట్టి గణేష్ విగ్రహాలకు పెయింట్లు వేస్తుంటుంది. ఈ అమ్మాయేకాదు, ధూల్‌పేటలోని పిల్లలంతా సీజన్‌లో తల్లి దండ్రులకు ఏదో ఒకరకంగా సాయపడుతుంటారట. ఏడు సంవత్సరాల అరుణ్ ప్రతిరోజూ అర్ధరాత్రి 12 గంటల వరకు విగ్రహాలు తయారుచేయటంలో తల్లిదండ్రులకు సాయపడతాడు. పాఠశాలకు వెళతాడటకానీ, పాఠశాలపేరు, ఏ తరగతి చదువుతున్నాడో అతనికే తెలీదు. కారణమేమంటే అక్కడి పిల్లలు పాఠశాలకు పోయేది బహుతక్కువ. ఎక్కువ భాగం విగ్రహాల తయారీలోనే కాలం గడిచిపోతుంది. ఫయాజ్, సంతూదేవి, మల్లిక... ఇంకా ఎంతో మంది నిద్రకళ్లతో, బలహీనమైన దేహాలతో రాత్రి రెండు గంటల వరకు పనిచేస్తుంటారు. అటువంటి వాళ్ళను ఆదుకోవటానికి చేసిన చట్టాలు, అధికారులు

మమ్మల్ని నిమజ్జనం చేస్తే బాగుండు...

పవర్ స్ప్రేయర్‌తో దేవతా విగ్రహాలకు రంగులద్దటం సీతల్ సింగ్ పని. రోజు మొత్తం పనిచేస్తే 40 రూపాయిలు కూలి ఇస్తారు. ఇద్దరు మొగపిల్లలు, ఒక ఆడపిల్ల. భార్యాపిల్లలూ అందరూ కలిసి పనిచేస్తే రోజుకు 120రూపాయులు సంపాదిస్తారు. అదీ సీజన్‌లోనే. మిగిలిన ఆరు నెలలూ సొంతంగా బొమ్మలు చేసుకొని అమ్ముకుంటారు. ఎంతో కాలంగా నీడపట్టున ఉండి సున్నితమైన పని చేయడంతో కష్టపడి చెమటోర్చే పని చేయలేమంటాడు. పస్తులు పడుకున్నా రోజులు ఎన్నో ఉన్నామని చెప్పాడు. ఇదిలా వుండగా హుసేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనంపై అధికారులు కొత్త ఆలోచనలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులతో బంక మట్టితో గణేష్ ప్రతిమలు చేయించాలనే వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టనున్నారు. రంగు రంగుల భారీ విగ్రహాలు హుసేన్ సాగర్‌లో నిమజ్జనం చేయడంతో నీరు కులుషితమవుతుందని, అందుకు నివారణలో ఇదో మార్గమంటారు. ఈ విషయం తెలిసినప్పటి నుండి సీతల్ సింగ్‌కు కంటిమీద కునుకులేదట. అధికారుల ప్రయత్నం ఫలిస్తే తమ బతుకేం గాను... అంటాడు. అందుకే కడుపు మండిన సీతల్ 'మమ్మల్నీ నిమజ్జనం చేస్తే బాగుండు'... అంటున్నాడు.

మాత్రం నిద్రావస్థలో ఉన్నారు.

లక్షలు పెట్టుబడి పెట్టి పైసలేరుకుంటున్నాం

గణేష్ విగ్రహాలు తయారు చేయటానికి ఈ సీజన్‌లో ప్రతి కుటుంబం రెండు మూడు లక్షల పెట్టుబడి పెడుతుంది. అన్ని కుటుంబాల వారూ అప్పులు తీసుకొచ్చే మెటీరియల్ కొనుక్కొస్తారు. సీజన్‌కు ముందుగా అప్పుతీసుకుంటే వడ్డీ మూడు రూపాయలే. అదే సీజన్ ముమ్మరమైన తరువాత అంటే వినాయకచవితికి మూడు నెలలకు ముందుగా అప్పుతీసుకోవాల్సి వస్తే నూటికి ఎనిమిది రూపాయల వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. వినాయక చవితి అయిపోయిన మరుసటిరోజే ఎక్కడెక్కడి వడ్డీ వ్యాపారులు ధూల్‌పేటకు చేరుకుంటారు. తమకు రావలసిన డబ్బు అణాపైసలతో సహా వసూలుచేస్తారు. ఎవరి అప్పులు వారికి తీర్చి, చివరకు లెక్కలు చూసుకుంటే పది వేలకు మించి మిగలవు. బ్యాంకులు లోన్ ఇచ్చి ఆదుకుంటే బతికి

మొహం మొత్తిన పాత మోడల్స్



ఇవి కోల్‌కత్తాలో తయారైన గణేష్ విగ్రహాలు. పాతిక నుండి 250 రూపాయల వరకు ఈ విగ్రహాల ధర పలుకుతాయి. మెటాలిక్ పెయింట్‌లో ఉండే మెరుపు ఈ విగ్రహాల్లో ఉంటుంది. ఎర్రమట్టితో తయారు చేస్తారు. కొత్తొక వింత పాతకరోత అన్న చందాన ఇప్పుడు భాగ్యనగర వాసులకు వీటిపై మోజు పెరిగింది. పూజకేకాదు సేవకు కూడా పనికొస్తాయి. రేటు కొద్దిగా ఎక్కువైనా వీటిని కొంటున్నారని గోపాల్ సింగ్ తెలిపాడు. మే నెలలోనే ఇక్కడకు ఏజంట్ వస్తాడు. అతనికి ఆర్డర్ ఇస్తారు. నోటి మంచితనంతో తమకు అక్కడి వారు విగ్రహాలు సప్లై చేస్తారు. అమ్మకాలు జరిపిన తరువాత డబ్బు చెల్లించాలి. అయితే ఏజంట్ ఎంత వడ్డీ వేస్తాడనే విషయాన్ని ఆయన గోప్యంగా ఉంచాడు. గత నాలుగు సంవత్సరాలుగా ఇతను ఈ విగ్రహాలను అమ్ముతున్నాడు. గత ఏడాది విగ్రహాలు పెద్దగా అమ్ముడు పోకపోవడంతో ఈ ఏడాది రెండు లారీల సరుకు మాత్రమే తెప్పించాడు. ఈ వ్యాపారం వీరు ఏడాది పొడవునా చేస్తారు.



బాగుపడతాం అంటాడు లోకేష్. ఎన్ని సార్లు బ్యాంకులను అర్థించినా లోన్ ఇవ్వట్లేదని అతని తండ్రి ఉమేష్ చెప్పాడు.

మహిళలకు ఉపాధిలేక ఇళ్లల్లోనే మగ్గుతుంటారు. సుధీర్ సింగ్ భార్య బిఇడి చేసింది. అయినా బయటి ప్రపంచంలోకి రావటానికి ఆమె భయపడుతోంది. మాతో మాట్లాడటానికి సైతం ఆమె తటపటాయించి, ఇంట్లో నుండి బయటికి రాలేదు. పరదా పద్ధతి లేకపోయినా, మహిళల్ని ఇంకా పంజరంలో చిలకల్లాగే చూస్తున్నారు. పనిచేస్తున్న యువతులను ఫోటోలు తీయటానికి అక్కడి పురుషులు ఇష్టపడలేదు. కొన్ని చోట్ల మాకు హెచ్చరికలు చేసిన సంఘటనలూ ఉన్నాయి.

రేట్లు పెరిగాయి- మా పాట్లు చూడండి

రాజస్థాన్, గుజరాత్ నుండి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వస్తుంది. పెట్రోల్, డీజల్ ధర పెరగడం, టోల్ గేట్లు జేబులకు చిల్లులు వేయడంతో లారీ బాడుగలు విపరీతంగా పెరిగాయి. ఆ ప్రభావం గణేష్ మీదా పడింది. గతంతో పోల్చుకుంటే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కేజీకి ఒక రూపాయి పెరిగింది. కేరళ నుండి దిగుమతి అయ్యే 30 కేజీల కొబ్బరిపీచు బండిల్ 310 నుండి 378 రూపాయలకు చేరుకొంది. వీటితోపాటు పెయింట్లు కేజీకి 20 రూపాయలు పెరిగాయి. గణేష్ విగ్రహాలను నిలిపే ఇనుప స్టాండుల ధర కూడా పెరిగింది. అందుకే ఈ ఏడాది గణేష్ విగ్రహాల ధర పెంచాలని భావిస్తున్నామని రూపేష్ సింగ్ తెలిపాడు.

వాళ్ళ ఇళ్ళు పిచ్చుక గూళ్ళు

వాళ్ళ ఇళ్ళు పిచ్చుక గూళ్ళులా ఉన్నాయి. కుటుంబాలు పెరగటం, ఎవరి సంసారం వారు ఏర్పాటు చేసుకోవటంతో ఒకే ఇంటిని చిన్న చిన్న గదులుగా తడికలు, చెక్కలతో పార్టీషన్ చేశారు. అందువల్ల అది పేరుకు మాత్రమే ఇల్లు. ఇంట్లోని వస్తువులతోనే ఆ గది నిండిపోయి ఉంటుంది. వంటా, వడ్డన, పడకా, అంతా గణేష్ పాదాలదగ్గరే. వినాయక చవితి తరువాత అమ్ముడుపోని విగ్రహాలకు పాలథిన్ షీట్ కప్పి ఉంచుతారు. మరుసటి ఏడాది ఆ విగ్రహానికి మెరుగులు దిద్ది అమ్మకానికి పెడతారు. ప్రతి ఏడాది చేసిన విగ్రహాలు మొత్తం అమ్ముడుపోవు. వాటన్నింటినీ సంరక్షించాల్సిన బాధ్యత వీరిదే. అందుకే వాళ్ళ ఇళ్ళు పిచ్చుక గూళ్ళలా కుదించుకుపోయాయి. విగ్రహాల కోసం కేటాయించిన షెడ్లు మాత్రం విశాలంగా ఉంటాయి. ●

ఆదుకుంటే గుడుంబా జోలికిపోము...



గణేష్ విగ్రహాల తయారీతో నాలుగు నుండి ఆరు నెలల కాలం గడిచిపోతుంది. మిగతా రోజుల్లో ఎక్కువ మంది గుడుంబా తయారుచేస్తారు. కొంతమంది ఉత్సవాల కోసం ఎదురుచూస్తుంటారు. దసరా ఉత్సవాలకు కనకదుర్గ విగ్రహాలు తయారు చేస్తారు. జనవరిలో సిటీలో జరిగే ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో బొమ్మల అమ్మకాల స్టాల్ పెడతారు. దీపావళికి లక్ష్మీ విగ్రహాలు చేస్తారు. అయితే ఇవి గణేష్ విగ్రహాలతో పోల్చిచూస్తే చాలా తక్కువగా అమ్ముడుపోతాయి. వందలాది కుటుంబాలు ఇదే వృత్తిపై జీవిస్తున్నాయి. పెరుగుతున్న కుటుంబాలకు తగ్గ ఆదాయం లేదు. చిన్న చిన్న దేవతామూర్తుల నుండి భారీ విగ్రహాలను తయారుచేసే నేర్పున్న ఇక్కడి వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణలేదు. జీవకళ ఉట్టిపడే విగ్రహాలు హుసేన్ సాగర్‌లో నిమజ్జనం అవుతున్న రీతిగా, వీరి కళ నీరుగారిపోతుంది. మారుతున్న తరాల మనోభావాలకు అనుగుణంగా విగ్రహాలు చేసి కళను బతికించుకొంటున్నామని చెపుతున్నారు. బతుకుదెరువు కోసం గతంలో బీడీలు చుట్టేవారు. అయితే తునికాకు సప్లై చేసేవారు లేకపోవడంతో ఆ వృత్తి మూల పడింది. డిసెంబర్ మాసం నుండి పతంగ్‌లు తయారు చేస్తారు. ఆయా నెలల్లో పిల్లాపెద్దా అందరూ ఇదే పనిలో తలమునకలై ఉంటారు. ఈ విధంగా ఏదో ఒక పనిచేసి బతుకుతుంటారు. ప్రభుత్వం ఆదుకుంటే గుడంబా జోలికి పోమంటారు.

* ముదిగంటి సుజాతారెడ్డి

అంధకారంలో అమెరికా

ఆగస్టు పధ్నాలుగవ తారీఖున నాలుగు గంటలకు అమెరికాలో కరెంటు పోయిందన్న వార్త దావానలంలాగా ప్రపంచమంతా వ్యాపించింది. " అమెరికాలో కరెంటు పోవడమేంది. నేను నమ్మనంటె నమ్మను" అంది భారత్ నగర్ నుంచి మా పిన్ని ఫోనులో. ఆమె ఈ మధ్యనే అమెరికా పోయి కూతురు దగ్గర న్యూయార్కులో ఆర్నెల్లు ఉండి వచ్చింది.

"అమెరికా అంటే తట్టాబుట్టా దేశమనుకున్నావా సుశీ! కరెంటు పోవడానికి. ఒక్క క్షణం కరెంటు పోదు అక్కడ. అసలు కరెంటు పోతుందన్న కాన్సెప్టే తెలియదు వాళ్ళకు. అది ఇండియా అనుకున్నావా ఏంది?" అంది పిన్ని ఫోనులో గట్టిగా. ఫోనును చెవికి కొంచెం దూరంగా పెట్టుకోవలసి వచ్చింది నాకు. అమెరికా పేరెత్తితేనే ఆవేశానికి గురవుతుంది. పిన్ని. "అబ్బ! అమెరికా భూతల స్వర్గమనుకో. అక్కడ మనలాగా తాగునీటి కరువు, పెట్రోలు ధరలు మండిపోవడం, గ్యాసు ధరలు పెరగడం, కరెంటు లేకపోవడం.. అంటే ఏమీ ఉండవు తెలుసా సుశీ!" పిన్ని గర్వంగా అమెరికాలో ఆర్నెల్లు ఉండి పుణ్యభూమి భరత్ నేల మీద అడుగు పెట్టగానే అన్న మాటలు నాకింకా గుర్తున్నాయి. అయితే నువ్వన్నది నిజమేనా - అదే.. కరెంటు పోవడం. పాపం! కరెంటు లేక వాళ్ళు ఎంత అవస్థ పడ్డారో అంది పిన్ని వెంటనే జాలిగా. ఆమె గొంతు నేను నమ్మలేను అన్నట్లుగానే ఉంది. "మరి రోజుకు ఎన్ని గంటలో కరెంటులేక మనం బాధ పడ్డం లేదా పిన్నీ!" అన్నాన్నేను. 'మనకు అలవాటయిందమ్మా. కాని వాళ్ళకో పాపం! కరెంటు పోవడమనేదే ఎరుగరు. అందులో అన్నీ కరెంటు మీదనే నాయె! వంట కరెంటే! ఫోన్లు కరెంటే! ఇంట్లో నుంచి అంటె.. ఐ మీన్.. అపార్టుమెంటు నుంచి వీధిలోకి పోవాలన్నా కరెంటుతో నడిచే లిఫ్టులో నుంచి పోవాలెనాయె!... అక్కడ ఒక్కొక్క అపార్టుమెంటు యాభై, నూరు అంతస్తులట్లా ఉంటాయి. మరి! పాపం ఎట్లా అన్ని మెట్లు దిగారో, ఎక్కారో...' పిన్ని గొంతు దాదాపు గద్గదమైంది.

"అయినా అన్నన్ని అంతస్తుల భవనాలేమిటి పిన్నీ! వాళ్ళను చూసి మనవాళ్ళూ అపార్టుమెంటులు కడుతున్నారు. కరెంటు ఉండదు! నీళ్ళుండవు! అటువంటప్పుడు ఏదో చిన్న ఇండ్లు కట్టుకోవచ్చు కదా! మనకెందుకు చెప్పు ఈ అపార్టుమెంట్లు!" అన్నాన్నేను సమయం దొరికిందని. నా మాట చెవిని పెట్టలేదు పిన్ని. ఆమె దృష్టిలో అపార్టుమెంట్లు అభివృద్ధికి చిహ్నాలు.

"సరే! అమెరికాలో రైళ్ళన్నీ కరెంటుతోనే నడుస్తాయి. ట్రాఫిక్ లైట్లకు కరెంటు... కరెంటు అవసరంలేని దేమీ లేదు. కాఫీ ఛాయ్ తాగాలన్నా, కోక్ తాగాలన్నా కరెంటుతో నడిచే మెషినే! కోక్ చల్లగా లేంది తాగం కద! కరెంటు లేకపోతే ఫ్రిజ్, ఫ్రీజర్లు నడువవు! పాపం! చల్లని కోక్ లేక ఎంత బాధపడ్డారో వాళ్ళు!" మళ్ళా జాలిపడింది పిన్ని.

"మొన్న ఎండాకాలంలో ఓ రోజంతా కరెంటు లేక ఫ్రిజ్ పని చేయలేదు పిన్నీ! మాయింట్లో. అప్పుడనుకున్నాను - మన నిత్య జీవితం ఫ్రిజ్ మీద ఆధారపడి పోయిందే అని. వారం రోజులకు కొన్న కూరగాయలు వాడిపోయాయి. కుళ్ళిపోయాయి. పాలు విరిగిపోయాయి. గుడ్లు వాసన బట్టాయి. కూరలు నాలుగు రకాలవి మిగిలితే దాంట్లో కుక్కాను. అన్నీ పాచిపోయాయి. పెరుగు పులిసిపోయింది. ఇదంతా చూసి ఫ్రిజ్ వాడకం మానెయ్యాలనుకున్నాను పిన్నీ! ఏ రోజు కూరగాయలు, పాలు ఆ రోజు కొనుక్కొని మా నాయనమ్మ కాలంలో లాగా చేద్దామనిపించింది నాకు. ఇంతగా ఈ పరికరాల మీద ఆధారపడడమేంది చెప్పు పిన్నీ! అమెరికా వాళ్ళు తమ చుట్టూ వున్న వస్తు సంపదతో పాటు ఇంకా ఈ కరెంటు యంత్రాల మీద ఆధారపడిపోతున్నారు.... పోతున్నారేంది పోయారు. ఇప్పుడైనా మనం కాస్త ఇంత యంత్రాల మీద... ఫ్యాన్లు, ఏసీలు అంటూ వాటికి అలవాటు పడడం మానుకోవాలి" అన్నాన్నేను.

"అయ్యో సుశీ! అక్కడ ఇల్లు ఊడవాలన్నా కరెంటు కావాలె. అంతా వాక్యూమ్ క్లీనర్లే కద!" అంది పిన్ని ఫోనులో గర్వంగా. ఆమెకు అమెరికా అంటె చాలు గుండె ఉప్పొంగుతుంది. "సరే! మన ప్రభుత్వాలేమో పంట పండించే రైతులకు వాళ్ళ నీటి మోటర్లకు కరెంటు ఇయ్యకుండా పట్నాల్లో పెద్ద పెద్ద ఇండ్లల్లో, ఆఫీసుల్లో చల్లగా కూర్చోవడానికి, ఏసీల కోసం కరెంటు నిరాటంకంగా సప్లయ్ చేయాలని చూస్తున్నారు. పాపం! రైతులకు కరెంటు కోత, మీది నుంచి కరెంటు బిల్లుల మోత! ఎన్నో ఆఫీసుల్లో చూడు కావల్సినంత సూర్యుని వెలుగు వుండగా పట్టపగలే లైట్లన్నీ వెలిగించుకొని కరెంటు దండగ చేస్తుంటారు. అవసరమైన వాటికి కరెంటు వుండదు" అన్నాన్నేను.

"నువ్వెన్నైనా చెప్పు సుశీ! అవసరమైనా, కాకున్నా అమెరికాలో కరెంటు బోలెడు. అందుకే గద ఈతి బాధలే లేవని మన వాళ్ళు అక్కడికి పోతే అక్కడే వుండిపోతారు" నవ్వింది పిన్ని.

"సరే! ఎంత వున్న వాళ్ళయినా యంత్రాలకు బానిసలై యంత్రాలిచ్చే సుఖాలకు అలవాటు పడితే మానవతకు ఎంత ముప్పో ఇప్పుడైనా అందరూ తెలుసుకోవాలి. పిన్నీ!" అన్నాన్నేను.

"అవును సుశీ! సెప్టెంబరు రాబోతుంది కద!... సెప్టెంబరు అంటేనే నాకు ఒళ్ళు జలదరిస్తుంది... ఇదేమైన టెర్రరిస్టుల పని కాదు గద!..." అంది పిన్ని సందేహంగా. "టెర్రరిస్టుల పని కాదనే అంటున్నారు. సాంకేతిక లోపం వల్ల జరిగిందంటున్నారు. ఏదైనా ఊహించంది జరిగింది" అన్నాన్నేను ఫోనులో.

"ఎంతయినా చెప్పు సుశీ! ఇది టెర్రరిస్టుల పనే!.." అంది పిన్ని గట్టిగా. నేను మళ్ళా ఫోనును దూరం జరిపాను నా చెవి నుంచి.

"అయినా టెర్రరిస్టుల పకడ్బందీ ప్లానుకు మనకాశ్చర్యం కాకమానదు పిన్నీ!... అదే నేను 2001 సెప్టెంబరు పదకొండో తారీఖు సంగతి అంటున్నారు. అమెరికా అన్ని విషయాల్లో ముందున్నదని అంటావు కద పిన్నీ! అయితే ఈ టెర్రరిస్టుల ప్లానును తెలుసుకోలేక పోయిందంటావా!" అడిగాన్నేను. పిన్ని నా మాటలకు జవాబు చెప్పలేదు.

"సుశీ! ఎవరో తలుపులు బాదుతున్నారు. కరెంటు లేదేమో బెల్లు మోగలేదేమో తలుపులు పగల గొట్టేట్లున్నారు. ఫోను పెట్టేస్తున్నాను" అంది పిన్ని. ●

✻ చింతా అప్పలనాయుడు

అమ్మ చెట్టు



సెట్టు...
తాటిగిడుగేసుకొని...
అమ్మ ఒడిలో నన్ను
కూర్చోబెట్టుకున్నట్టు...
ఈ సెట్టు కింద పారేసుకున్న
నా సిన్న నాటి గేపకాలను
కోడిపిల్లలా ఒక్కొక్కటే ఏరుకోవడం నాకు ఇష్టం.
ఒక్క నాకేనా ఎవరికి మాత్రం ఇష్టముండదు.
మా అమ్మ పోతూపోతూ...
ఈ సెట్టునే నాకు సూపెట్టింది.
అసలు నన్ను ఇంతోడ్ని సేసింది ఈ సెట్టే...
కొమ్మల సేతుల్తో ఆడించి
ఆకుల పీపల్తో పాడించీది
పింజల్ని కాయల్ని నా ముందల రాల్చి
బడిసాల మొగమే ఎరుగని నాకు
బడి పంతులై...
అచ్చురాల ఆకారాలను సూపెట్టీది.
కొత్తామాస రోజులొత్తేసాల్లు
రకరకాల పిట్టలతోటి...
నన్నూ ఒక పిట్ట పిల్లను జేసి...
సిగురాకుల పొత్తి గుడ్డల్లో పసికందును జేసి...
ఎచ్చని పురిటి మంచమయ్యేది.
వానాకాలమొత్తేసాలు
సినుకుల తుమ్మ ముల్లు
నా ఒంటిని అంటుకోకుండా
ఆకుల అర సేతులతో అడ్డుకుండీది.
నాయుడోరి గుంటలు నన్ను
ఆటలో అంటి పండును జేసి
కాలకిందేసి తొక్కీసినపుడు
నా ఒంటిని గుచ్చుకున్న ఆల మైలసూపుల సూదుల్ని దులిపి
తన పూల సేతులతో నా మాలగాయానికి మందు రాసేది!
రోలు బద్దలు గొట్టీసిన
రోహినీ కార్తి ఎండల్లో
ఎండిన తన ఒంటిలోని
రెండు పక్కటెముకలు నాకిచ్చి
గెంజి నీలై మరిగి...
నా కడుపు మంట సల్లారిసీది!
నా బడీ...
ఏ గుడీ...
అమ్మ ఒడీ...
అన్నీ ఆ సెట్టే...
ఒక రోజు...
రాచ్చస బల్లినాంటి దేదో వొచ్చింది
ఎడల్పు రోడ్డు పాము
అమ్మ సెట్టును మింగీసింది!
అన్ను మల్లా అనాదను సేసింది!!

✻ వి.ఆర్.వాగోలు

అలవాట్లకు అనుకరణే ఆయువు

'టోనీ! మామయ్యేలా దగ్గుతాదమ్మా?' అనగానే సరిగ్గా వాళ్ళ మామయ్య దగ్గినట్లుగానే అనుకరించి చూపాడు టోనీ. ఇంతకూ టోనీ వయసెంతనుకున్నారు ? కేవలం సంవత్సరం మూడు నెలలు మాత్రమే. కళ్యాణీ టీవీలో వస్తున్న పాటకు డాన్సు వెయ్యమ్మా అని వాళ్ళ అమ్మ అడగ్గానే సినిమాలో వేసినట్లుగానే చూడముచ్చటగా డాన్స్ వేయటం ప్రారంభించింది కళ్యాణి. ఎక్కడో దూరంగా టేప్‌రికార్డరులో వినిపిస్తున్న పాటనందుకొని చక్కగా పాడటం ప్రారంభించింది లక్ష్మి. ఉదయం లేచిన దగ్గర నుండి పిల్లలలో ఇటువంటి విషయాలు అనేకం మనం గమనించవచ్చు. వయస్సు పెరిగే కొద్దీ బాల్యంలో ఉన్న ఈ అనుకరణ స్వభావమే వారిలో అలవాట్లుగా మారే అవకాశం ఉంది.

ఎటువంటి బాదరబందీలు లేని బాల్యం నిజంగా చక్కటి దశగా చెప్పవచ్చు. తొలి బాల్య దశలో చిన్నారులు తాము, తమ ఇల్లు, పరిసరాలను చాలా నిశితంగా గమనిస్తుంటారు. పరిశీలన ద్వారా అనేక విషయాలు గ్రహిస్తారు. గ్రహించిన విషయాలను మరలా ఏదో రూపంలో ఏదో ఒక విధంగా తిరిగి వ్యక్తం చేస్తుంటారు. సాధారణంగా చిన్న పిల్లలకు ఏ విషయాలూ తెలియవు. అమాయకులు అని పెద్దలు అంటుంటారు. ఆ అభిప్రాయం సరైంది కాదు. బాలబాలికలు తమ పూర్వ బాల్య దశలో చూచిన, గ్రహించిన, పరిశీలించిన ప్రతి విషయాన్ని తిరిగి వ్యక్తీకరించేందుకు ప్రయత్నిస్తారు. చిన్నారులలో సహజంగా ఉండే అభ్యసనా ప్రక్రియలో పరిశీలనకు, అనుకరణకు ప్రముఖ పాత్ర ఉంటుంది. అందరు పిల్లలు అన్ని విషయాల పట్ల ఆకర్షితులు కాలేరు. ఒక్కొక్కరు ఒక్కో విషయం పట్ల ఆసక్తి. అభిరుచి కలిగి ఉంటారు.

నిరంతర పరిశీలన, అనుకరణల ద్వారా బాలలు గ్రహించిన విషయాలు తగిన సహజ వాతావరణం లభించినపుడు వ్యక్తం చేయడానికి వెనుకాడరు. ఇటువంటి విషయాలు మనం అనేక సంఘటనల ద్వారా చూడవచ్చు. కొంతమంది పిల్లలు పాఠశాలల్లో, తరగతి గదులలో ఉపాధ్యాయులు ప్రవర్తించే తీరును అభినయించడం, కొందరు ఇతరులు నడిచినట్లు నడవటం, మాట్లాడటం, కొందరు సినిమాలలో నాయికా నాయకులను అనుకరించడం, కొంతమంది డాన్సులు, పాటలు అనుకరించడం నిత్యం జరిగేవే. అనుకరణల ద్వారానే ముఖ్యంగా బాల్యంలో భాష నేర్చుకుంటారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అనుకరణ ద్వారానే అభివృద్ధి, మానసిక వికాసం పెంపొందుతాయి. బాల్య జీవితంలో చిన్నారుల కృత్యాలను గమనిస్తే అవన్నీ అనుకరణలని మనం తేలికగా చెప్పవచ్చు. ఆ అనుకరణ భాష కావచ్చు, వేషం, నడవడిక, ప్రవర్తన, ఏదైనా కావచ్చు. దీనికి తల్లిదండ్రులు, ఇల్లు, పరిసరాలు, ఇతర సన్నివేశాలే వేదికలనవచ్చు.

పసిమొగ్గల జీవితాలలో ఇంతటి ప్రాముఖ్యం కలిగిన అనుకరణ ద్వారానే అలవాట్లు, అభిరుచులు, ప్రవర్తన కూడా ప్రభావిత మవుతుందనడంలో ఆశ్చర్యం లేదు. ఈ అనుకరణ బాలల్లో మంచి లక్షణాలు పెంపొందించడంలో అయితే ఫర్వాలేదు. కాని భావిజీవితంలో వీటివల్ల బాలలు చెడు మార్గం పట్టనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. చిన్నారులు స్వతహాగా మంచి స్వభావం కలిగి ఉన్నప్పటికీ ఇతరులను, పరిసరాలను అనుకరించడం ద్వారా వక్రమార్గం అవలంభించే అవకాశం లేకపోలేదు. అందుకని చిరుచిరు నడతల బుడతలను బాల్యంలో ఓ కంట కనిపెట్టి ఉండి వారు ఏమి చేస్తున్నారో గమనిస్తుండాలి. అమాయకులైన ఆ చిన్నారుల వైపు ఓ సారి తొంగి చూడాలి.

వారి ఆలోచనా విధానాన్ని పసికట్టాలి. బాల్యంలో మనస్సు చంచలత్వం కలిగి స్థిరత్వం లేకుండా ఉంటుంది. ఎటువంటి చిన్న ప్రభావానికైనా లొంగిపోయే అవకాశం ఉంది. కొత్తదనం వైపు ఆకర్షితులవుతారు.

బాల్యంలో అనుకరణ ద్వారా సంతరించుకున్న లక్షణాలు కొన్ని వారి భావి జీవితంలో తప్పక తమ ప్రభావాన్ని చూపి అవే అలవాట్లుగా మారతాయి. ఇటువంటి సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయులు ఏ ఏ అనుకరణలు మంచివో సోదాహరణంగా వారికి అవకాశం లభించినపుడల్లా వివరిస్తుండాలి. పరిసరాల నిశిత పరిశీలన నుండి గాని, మిత్రుల నుండి గాని, వారి సమ వయస్కుల నుండి గాని వారిని మనం విడదీయలేము. అటువంటి సమయంలో వారి స్వాతంత్ర్యానికి అడ్డు రాకుండా దుష్ప్రవర్తన నుండి వారిని వేరు చేసేందుకు ప్రయత్నించాలి. దీన్ని కొద్ది సమయంలో సాధించలేము. దీనికి ముందు తల్లిదండ్రులు తమకై తాము కొద్దిగా మార్పులు చేసుకోవాలి. పిల్లల ముందే బీడీ, సిగరెట్, చుట్టమటి వాటిని తాగరాదు. పిల్లల ముందు అసభ్యకర పదజాలం ఉపయోగించకుండా జాగ్రత్త పడాలి. కొన్ని పనులు (సిగరెట్లు వెలిగించడం లాంటివి) బాలలచే చేయించరాదు. బాల్యంలో తల్లిదండ్రులు పిల్లలకు మాదిరిగా ఉండాలి. ఏదైనా ఒక పరిమితికి మించకూడదని, దానివల్ల అనర్థాలే తప్ప ప్రయోజనం ఉండదని సావధానంగా నిదానంగా వివరించాలి.

బాలల్లో ఉండే మంచి లక్షణాలను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. తద్వారా వారిలో ఉత్సాహం, ఉత్తేజం, నైతిక స్థైర్యం పెంపొందుతుంది. అనుకరణలో వున్న లాభనష్టాలను వారికి సున్నితంగా తెలియచెప్పాలి. దీనివల్ల బాలబాలికలలో అనుకరణ పట్ల అవగాహన పెరిగి మంచి, చెడు విచక్షణ పెంపొందుతుంది. ఒక్కొక్కసారి మంచికన్నా చెడువైపు ఆకర్షితులయ్యే అవకాశం ఉన్నప్పటికీ తాను పెంపొందించుకున్న విచక్షణా జ్ఞానం ద్వారా మంచి మార్గంలోకి వచ్చే అవకాశం ఉంది. కేవలం బాల్యంలో పిల్లలకు అనుకరణలు ఏ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలో తెలియజెప్పే వారు లేకనే ఎక్కువగా విచక్షణా జ్ఞానం కోల్పోయి వక్రమార్గంలో పయనించడానికి అవకాశం ఉంటున్నది.

పై విషయాలను గమనిస్తే అనుకరణే అలవాట్లకు మూలకారణమని తెలుస్తోంది. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన అనుకరణను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో చిన్నారులు మన చేయి దాటిపోవచ్చు. కనుక తల్లిదండ్రులు, పెద్దలు అనుకరణ గూర్చి వివరించి మంచి మాటలు, ప్రవర్తన ద్వారానే వారిని మంచి బుద్ధిమంతులుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. అనుకరణ అనర్థాలకు హేతువు కాకుండా వ్యక్తి వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దే సాధనంగానూ మలిచే వీలుంటుంది. ●

✻ యాసలపు సూర్యారావు

విశ్వాసం

అవంతీపురాన్ని వల్లభ మహారాజు పరిపాలిస్తున్నాడు. తన అశ్వశాలలోని గుర్రాలను సంరక్షించడానికి కొందరు నౌకర్లను నియమించాడు. తను మాత్రమే వినియోగించే గుర్రం యోగక్షేమాలు చూసేందుకు ఒక నౌకర్ని ప్రత్యేకంగా నియమించాడు వల్లభుడు. ఆ గుర్రాన్ని వేరుగా కట్టేస్తారు. దాని పేరు పంచ కళ్యాణి. వీరయ్య దాని మంచిచెడులు చూస్తుంటాడు. అందుకే అతనంటే గుర్రానికి అమితమైన ప్రేమ. అతను అశ్వశాలకు రాగానే పంచకళ్యాణి ఆనందంతో ముందుకాళ్లను పైకెత్తి పెద్దగా సకిలించి స్వాగతం పలుకుతుంది. వాడి కాళ్లను ప్రేమగా నాకుతుంది. ఇది రాజుగారు తన కోటలోనుంచి గమనించాడు. తనను చూసి పంచకళ్యాణి ఎలా స్పందిస్తుందో చూడాలనిపించింది రాజుగారికి.

వెంటనే ఒంటరిగా అశ్వశాలకు వెళ్లాడు. ఆయనను చూసినప్పటికీ అది ఏ మాత్రం చలనం లేకుండా మేత మేస్తోంది. దాంతో రాజుగారికి ఒళ్లు మండిపోయింది. 'రాజునైన నన్నే లెక్కచేయదా? నా దగ్గర పనివాడిని మాత్రం గౌరవిస్తుందా?'అని పళ్లు నూరాడు. ఈర్ష్యకు లోనయ్యాడు. 'ఇదంతా నౌకరు వీరయ్య పనే. నా గుర్రాన్ని నాకు వ్యతిరేకంగా తయారు చేశాడు.వాడికి బుద్ధి చెప్పాల్సిందే' అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా అతనిని అశ్వశాలకు పిలిపించాడు. పరుగున వచ్చిన వీరయ్యను రాజుగారు కొరడాతో బాదడం మొదలెట్టాడు. విషయం అర్థంకాని వీరయ్య లబోదిబోమని గోలపెట్టాడు. ఇదంతా గమనించిన పంచకళ్యాణి తన మెడకు కట్టినతాడును తెంపుకొని ఒక్కసారిగా రాజుగారిపైకి ఉరికింది.ఆయనను నోటితో కరచి కాళ్లతో తన్నింది. వెంటనే నౌకరు వీరయ్య కొరడాతో కొట్టి అదుపు చేశాడు. ఇంతలో ఈ విషయం కోటలోని మంత్రికి, ఇతర పరివారానికి తెలిసింది. అందరూ వచ్చి రాజుగారిని రాజవైద్యుని దగ్గరకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. మంత్రి, రాజ వైద్యుడు విషయం పూర్తిగా తెలుసుకుని రాజుగారివైపు చూస్తూ 'మీరు తొందరపడ్డారు' అన్నారు. దానికి రాజుగారు మరింత ఆగ్రహంతో 'గుర్రం నాది, దానికి పెట్టే తిండినాది. దాని సంరక్షకుడికి ఇచ్చే జీత భత్యాలు నావి. అలాంటప్పుడు నన్ను కాకుండా వేరొకర్ని గౌరవించి, నన్ను అనామకుడిలా చూస్తోంది. అందుకే నాకు వళ్లు మండిపోయి నాలుగు తగిలించాను. ఇది తప్పా?' అని తిరిగి వారిని ప్రశ్నించాడు. 'నిజమేనండి మీరు చెప్పినదంతా అక్షరాలా నిజమే. కాని అది పశువు. దానికి మీ డబ్బుల గురించి తెలియదు. మీరే యజమాని అని అంతకంటే తెలియదు. గుర్రానికి దాణా వేసి, మాలీసు చేసి దానికి రోగమొస్తే వైద్యం చేయించేవాడు వీరయ్యే. దాని కాళ్లు గుదులు పట్టకుండా బయటకు తీసుకెళ్లి నడిపించి, పరుగెత్తించేది వీరయ్యే. మీకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా గుర్రానికి తర్ఫీదు ఇచ్చేది వీరయ్యే. మనిషికంటే జంతువే చాలా విశ్వాసమైంది. అందుకే అది వీరయ్యను చూడగానే ఉత్సాహపడటం సహజం. తనను ప్రేమించే, తిండిపెట్టే వీరయ్యను కొట్టటం చూసి ఆ నోరులేని జంతువు సహించలేకపోయింది. మీ మీద తిరగబడింది. మీరు రాజుగారన్నది దానికి తెలియదు. దానికి తెలిసిందల్లా మంచివాడైన వీరయ్యను కాపాడడమే' అని చెప్పారు. ఇదంతా విన్న రాజు తన అహంభావాన్ని పక్కనపెట్టి నిజాన్ని గ్రహించాడు. తొందరపడ్డాననుకున్నాడు. వీరయ్యకు క్షమాపణలు చెప్పాడు. పశ్చాత్తాపపడ్డాడు.





క్విజ్-72

1. గ్రామ్ ఫోన్ కనుగొన్నది ఎవరు ?
ఎ.ఎడిసన్ బి. జేమ్స్‌వాట్

2. 'అరేబియన్ నైట్స్' రచయిత ఎవరు?
ఎ.సర్ రిచర్డ్ బర్టన్ బి. కిప్లింగ్

3. ముంబయి దేనికి ప్రసిద్ధిచెందినది?
ఎ. వస్త్రములు బి. ఆభరణములు

4. అతి చిన్న పక్షి?
ఎ.హమ్మింగ్ బి. కోడిపిల్ల

5. విజయవాడ ఏ నది ఒడ్డున వుంది?
ఎ. గంగా బి. కృష్ణా

6. శ్వాసక్రియలో గ్రహించునది?
ఎ.కార్బన్‌డై ఆక్సైడ్ బి.ఆక్సిజన్

7. సూర్యగ్రహణము ఏ రోజున ఏర్పడుతుంది?
ఎ.పౌర్ణమి బి.అమావాస్య

8. కృత్రిమమైన దారమునకు ఉదాహరణ?
ఎ.రేయాన్
బి.నూలు

9. భారత రాజ్యాంగమును రూపొందించినది?
ఎ. అంబేద్కర్
బి. రాజ్యాంగపరిషత్

10. ఈ ఫొటోలోని వ్యక్తి ఎవరు?
ఎ. ములాయం సింగ్ యాదవ్
బి. రామ్‌విలాస్ పాశ్వాన్

వా...వా...వైట్ షీప్!



మొదటి బొమ్మలో గొర్రె చూడండి. ఎంచక్కా కళ్లు మూసుకుని కలలు కంటోంది. కలలోంచి బైటపడేసరికి మీరేం చేస్తారంటే... అచ్చం దానిలాగే వుండే గొర్రెబొమ్మ వేయాలి. వేసి... వా...వా...వైట్‌షీప్ అని పాడండి. ఓకేనా.

చిన్నారి చిత్రకారులు



ఎ.మణికాంత్,
5వ తరగతి,
రూపాస్కూల్,
భద్రాచలం.

యం.నవ్య,
9వ తరగతి, జ్ఞానజ్యోతిమందిర్,
పుత్తూరు.



బి.యశ్వంత్ లేచాన్ రంగదొర,
6వ తరగతి,
రవీంద్రహైస్కూల్,
వినుకొండ



సిహెచ్.శివశంకర్,
4వ తరగతి,
భద్రాచలం.

విచిత్రమైన వేలు

హాయ్! మీకు విచిత్రమైన వేలును చూపించనా. అందరూ మాంచి ఉత్సాహంగా వున్నట్టున్నారు. అయితే వెంటనే... మీ చూపుడు వేళ్లను బొమ్మలో చూపించినట్టుగా కళ్ల దగ్గరగా వుంచుకోండి. కంటికి వేళ్లకు మధ్య 7,8 సెంటీమీటర్ల దూరం వుండాలి. మీ వేళ్ల పైనుంచి ఏదైనా దూరపు వస్తువుపై మీ చూపు నిలపండి. ఇప్పుడు మీ చూపుడు వేళ్లను ఒకదానిమీదనుంచి ఒకటి ఒక సెంటీమీటరు దూరంలో వుండేలా నిలిపి, వాటి మధ్య నుంచి చూడండి. గాలిలో రెండువైపులా గోళ్లున్న ఒక విచిత్రమైన వేలు మీకు కనిపిస్తుంది.

మేజిక్! మేజిక్!!

ఇదెలాగంటే... మీ కళ్లముందు మీ రెండు వేళ్లనూ వుంచినప్పుడు మీ ఎడమ కంట్లోని ఎడమ వేలి బొమ్మ కుడికంట్లోని కుడివేలి బొమ్మా.. వీటిభాగాలు కలసినందువల్ల ఇరువైపులా గోళ్లున్న చిత్రమైన వేలు మీకు కనిపిస్తుంది. విచిత్రంగా వుందికదూ.

క్విజ్ 71 జవాబులు

1. లూయిస్ బ్రెయిలీ 2. నెహ్రూ 3. 18 4. జల 5. ఒంటె 6. రజియాబేగం 7. కార్బన్‌డై ఆక్సైడ్ 8. 32 9. మిస్సోరి మిసిసిపి 10. బిస్మిల్లాఖాన్

క్విజ్ 70కి సరైన సమాధానాలు రాసిన వారు :

యాళ్ల మల్లికార్జునరావు, 10వ తరగతి, జడ్‌పిహెచ్‌స్కూల్, శానిపల్లిలంక, అయినపల్లిమండలం. **కాలువ శ్రీఅనూహ్య**, 5వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. **ఎమ్.శ్రీలక్ష్మి**, 5వ తరగతి, చిన్నమండలవీధి, శ్రీకాకుళం. **కె.వి.రమణ, ఆర్.రమణ**, 10వతరగతి, కొత్త కొండరగోలు, శ్రీకాకుళం. **సిహెచ్. జమలారావు**, 8వ తరగతి, మద్దులపర్వ, కృష్ణా. **వి.పుల్లారావు**, 10వ తరగతి, యర్రగొండపాలెం, ప్రకాశం. **సిహెచ్. శ్రీనివాసరెడ్డి**, 10వ తరగతి, శ్రీనివాసనగర్, త్రిపురాంతకం.

జరీశాలువాలో చెప్పు

ఓ సారి అక్బర్ చక్రవర్తి బీర్బల్‌ను పిలిపించి 'బీర్బల్! మనిషిలో నమ్మకం ఎక్కువగా వుంటుందా? ప్రేమ ఎక్కువగా వుంటుందా?' అని అడిగాడు. దానికి బీర్బల్ ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా 'ప్రభూ! నమ్మకమే ఎక్కువగా వుంటుంది' అన్నాడు. ఈ సమాధానం ఆయనకు నచ్చలేదు. 'మరి నిరూపించగలవా?' అని అడిగాడు. సరేనన్నాడు బీర్బల్.

ఆ తర్వాత తన కాలి చెప్పు ఒకటి జరీ శాలువాలో చుట్టి, దాన్ని ఊరవతల మైదానంలో పూడ్పించాడు. దానిపై ఒక గుడి కట్టించాడు. అంతటితో ఆగక ఒక పురోహితుడ్ని కూడా ఏర్పాటుచేశాడు. ఆ దేవుడికి మహిమలెక్కువని ప్రచారం చేయించాడు. ఇదంతా రహస్యంగానే సుమా. జనాలంతా అక్కడకు వచ్చి పూజలు చేయసాగారు. పాదుషాగారికి కూడా ఆవిషయం తెలిసింది. ఆయనకూడా సభాసదులతో కలిసి వెళ్లి మొక్కసాగారు. బీర్బల్ మాత్రం అలా చూస్తుండిపోయాడు. అప్పుడు అక్బర్ బీర్బల్ వైపు ఆశ్చర్యంగా చూశాడు. దానికి సమాధానంగా ఆ గుడిమీద నమ్మకం లేదని చెప్పాడు. తను మాత్రం దేవునికి మొక్కుకున్నానని చెప్తాడు అక్బర్. 'ఉదయపూర్ యుద్ధంలో విజయం కలగాలని కోరుకున్నారా?' అనడిగాడు బీర్బల్. ఈలోగా ఒక భటుడు వచ్చి విజయం మనదేనని చెప్పాడు. అప్పుడు అక్బర్ 'చూశావా బీర్బల్ నేను మొక్కాను. నా కోరిక నెరవేరింది' అంటాడు. 'కాదు ప్రభూ! మీరు ఇప్పుడు మొక్కారు. కానీ విజయం ఇందాకే మిమ్మల్ని వరించింది. మీరు నమ్మకంతో యుద్ధం చేశారు. గెలిచారు' అంటూ ఆ చిన్ని గుడి తవ్వి తను శాలువాలో చుట్టి పెట్టిన చెప్పు తీసి చూపించి విషయం అంతా చెప్తాడు. అప్పుడు అక్బర్ బీర్బల్ యుక్తిని మెచ్చుకున్నాడు.

అక్బర్–బీర్బల్ కథలు

కలం స్నేహం



పేరు: చిట్టెల సతీష్‌కుమార్,
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి పేపరు చదవడం, క్రికెట్ ఆడడం.
పూర్తి చిరునామా : చిట్టెల సతీష్‌కుమార్, సన్నాఫ్ రాజమల్లయ్య, చిగురు మామిడి, కరీంనగర్.

పేరు: డి.హాసన్ చైతన్య,
వయసు : 13 సం॥
చదువు : 9 వతరగతి
హాబీలు : ప్రజాశక్తి పేపరు చదవడం, స్టాంపులు, నాణేల సేకరణ.
పూర్తి చిరునామా : డి.హాసన్ చైతన్య, సన్నాఫ్ హుస్సేన్ బాబు, ఇం.నెం: 41-64/4, బండార్ నగర్, వనపర్తి, మహబూబ్‌నగర్.

హాయ్... మీక్కూడా కలం స్నేహం చేయాలని వుందా! మరి ఆలశ్యం ఎందుకు!! ఒక కార్డు తీసుకుని మీ పేరు, హాబీలు, చదువుతున్న తరగతి, పూర్తి అడ్రస్ రాయండి. ఇంకా... మీ ఫొటో కూడా అతికించి పోస్టు చేయండి...అంతే. మా చిరునామా : బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పఫర్ ఫిష్

హాయ్! ఇవాళ్టినుంచి మనం రకరకాల జంతువులకు సంబంధించిన విచిత్రమైన విషయాల గురించి తెలుసుకుందాం. పక్క బొమ్మలో కనిపిస్తోందే... అదేంటనుకున్నారు! పఫర్ ఫిష్! ఈ చేప తన శత్రువులనుండి విచిత్రంగా తప్పించుకుంటుంది. ఎలాగంటే... నీటినిగాని, గాలినిగాని పీల్చుకుని తన శరీరాన్ని రెండింతలు చేస్తుంది. అలా చేసి తుర్రుమని నీళ్లల్లోకి పారిపోతుంది.

పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

?	ణి
	క్కు
	రధి
	డి
	మనుడు
	క్కాయ

గతవారం జవాబులు

గ	ద
	బ్బిలం
	చ్చు
	ద్దించు
	తం
	రిక

హాలాహాలం - 'కోలా' హాలం



జక్కులోడికి వరస దూరపు బంధువు బామ్మర్దికింకా పెళ్ళి కాలేదు. కాలేదంటే దానిక్కారణం పెద్దగా పట్టించుకోకపోవడం... ఒకరిద్దరు తమ పిల్లనిస్తామన్నా ఏదో ఒక వంక పెట్టి వాడు వాటిని తప్పిస్తూనే వచ్చాడు. ఈసారికి మాత్రం అట్లా తప్పించుకోడానికి అన్ని మార్గాలూ మూసుకుపోవడంతో పెళ్ళి చూపులకు పోవడానికే నిర్ణయం తీసుకున్నాడు.

జక్కులోడు యాద్గిరిని తీసుకుని బామ్మర్దిని బయలుదేర దీసేసరికి అదో చిన్నసైజు పటాలమే తయారయింది. అమ్మ, నాన్న, అబ్బాయి, అక్క, బావ అబ్బో బలగం పెద్దదే అయింది.

“ఈ మాత్తరం అట్టహాసం లేకుంటే ఎట్లా... మగపెండ్లి వాండ్లంగదా.. హడలి పోవాలె” 'బృందం' పోగయి పిల్లవారింటికి బయలుదేరారు.

“బావా... నాకు పిల్ల నచ్చాలి.. అంతే! కంటికింపుగా... నదురుగా వుంటే చాలు!” బామ్మర్ది తన కోరికలను జక్కులోడితో చెప్పడంతో మీసాల శాల్తీకి చర్రుమంది! “అదేంటి? పిల్ల మాత్తరమే అట్టహాసంగా వుంటే సరిపోద్దా? అహఁ.. హడలిపోవాలి.. మన అంతస్తుకు తగ్గ కట్నం.. కానుకలు... అవేం వద్దంటే అస్సలు కుదర్దు!” మీసాల చివర్లను మెలేశాడు.

“అద్సరే.. ఒరె తమ్ముడూ... నీ పెండ్లే చివర్ది.. మాకు లాంఛనాలు సరిగా కుదరకపోతే నీ పెండ్లికీ... నీ పెండ్లానికీ రాం... రాం... మీ బావకు వుంగరం... సూటు లేంది నేనొప్పుకోను..!” బామ్మర్ది అక్క వూగిపోతూ వూదర పెడుతుంటే ఆవిడ భర్తగారు సూటులో తనను తాను బేరీజు వేసుకుంటూ ఊహాలోకంలో తేలిపోతూ వ్యాను అద్దాల నుండి ప్రకృతి సౌందర్యాన్ని గ్రోలుతున్నాడు.

“అరె బామ్మర్దీ... ఇన్ని రోజులు ఓపిక పట్టినోడివి... అహఁ... ఇపుడు మరీ ఈ పల్లెటూరు సంబంధానికి బయలుదేరదీసిన వేందిర? ఎంతైనా పల్లెటూరు సరుకు పల్లె సరుకే... ఛ.. హాయిగా ఏ కాలేజీ అమ్మాయినో చూసుకోక మరీ ఈ మొరటు మేళం ఏందిర ? అయినా ఏం చేస్తాం... నీ ఇష్టంరా బామ్మర్దీ”. జక్కులోడు మటమటలాడుతున్నాడు. అప్పటికి వ్యాను బరిగొడ్ల మధ్యన చిక్కుకుపోయి.. గుంటలు పడ్డరోడ్డులో తక్కుతూ తారుతూ... ఊరికి చేరింది. ఏముందక్కడ? నూటికి తొంభై శాతం గుడిసెలు... మురికి మనుషులు... గేదెలు... పశువులు... రొచ్చు... ఇండ్ల నుండి లుంగలు చుట్టుకొస్తున్న పొగ... చూసి బామ్మర్ది పెండ్లి కొడుకు కాస్తంత భయాందోళనలకే గురయ్యాడు. జక్కులోడు ముసిముసిగా నవ్వుకున్నాడు.“అహఁహఁ... చూడ్డానికే పోతున్నాంగానీ... చేస్కోడానికి” కాదు గదా! పిల్లాడు గుబులు పడుతూనే గొణిగాడు. వీళ్ళ వ్యాను రావడంతో అక్కడ చిన్న కలకలమే రేగింది. గోచీల వాళ్ళు... మాసిన మాసికల వాళ్ళు ఈగల్లా ఝుమ్మని వ్యాను వెంటపడిపోయారు.

“మన వెంకటాద్రిగారి పిల్లను చూడ్డానికొచ్చింద్రు... జర జరగండిర! పిలగాడు మాత్రం యమాఘస్టు... అచ్చం టీవీలో హీరోలాగున్నడే!” జనం అలజడిగా ఉంటున్న మాటలతో అబ్బాయి అంచనాలు కట్టాడు. ఇక్కడ టీవీలు కూడా వున్నాయన్నమాట... ఫర్వాలేదు! వ్యాను వెంకటాద్రిగారింటి ముందాగింది. విశాలమైన దొడ్డీ.. దొడ్లో కొబ్బరిచెట్లు.. గేదెలు... లేగదూడలు... మధ్యలో లంకంత ఇల్లూ... అవీ చూస్తుంటే మీసాల ఆసామి మనసు కాస్తంత కుదుట పడింది “ఫర్వాలేదు... ఉర్లో స్థితి మంతుడే... ఏ మాత్రం దాకా దేకుతాదో చూడాలి” అని గొణుక్కుంటూ గేటు దాటారు.

ఎదురుగా తలకాయ నిగనిగా మెరుస్తున్న లావుపాటి పెద్ద మనిషి ఆప్యాయంగా ఎదురొచ్చి బొజ్జ తడుముకుని వాచీ చూసుకున్నాడు. “ఫర్లేదు... వర్జ్యందాటి అమృత ఘడియలు వచ్చిపడ్డాయి.... రండి బావగారూ... బాబూ నీవు కాస్త కుడికాలు పెట్టు సాదరంగా ఆహ్వానించాడు.

లోపల అందరూ కుర్చీల్లో కూర్చుని కబుర్లకు తగులుకున్నారు. జక్కులోడి కడుపులో కరకరమని ఆకలి మొదలయింది. అటూ ఇటూ చూస్తే అందరూ అమ్మాయిలేనాయె!

“ఇంకాటైముంది. నా ఇంట్లో పెండ్లికి మిగిలిన కూతురు... దేవుడి దయ వల్ల నాకు పాతికెకరాల మాగాణీ... యాభై ఎకరాల మెట్ట... కొబ్బరి తోట... చిత్తం పదిమంది జీతగాండ్లు...

జక్కులోడికి గుండాగినంత పనైె కిటికీల దగ్గర ఆత్రంగా తొంగి చూస్తున్న జెమాజెట్టీల్లాంటి పాలేర్ల పటాలం కనిపించారు.

“ఏదో కట్నం కింద అయిదారు లక్షలు... కానుకలు సరే... శక్తి కొద్దీ... బంగారం వుంది లెండి... మీ ఆడపడుచులకేం అన్యాయం చేయను!”

“ఇంతకీ అమ్మాయి...!” బామ్మర్ది గొణిగాడు. ఆయన నవ్వి భార్యకు సైగ చేశాడు. ఆవిడ అమ్మాయిని తీసుకు వచ్చింది. అమ్మాయి హుందాగా... మంచి రంగులో మిలమిల మెరిసిపోతుంది. పెండ్లి కొడుకు మూర్ఛపోదామని బలవంతాన నిగ్రహించుకున్నాడు. అమ్మాయి పట్టుపరికిణీ... పూలఓణీతో కుందనపు బొమ్మలా కూచుని, క్రీగంట పరికించే సరికి జక్కులోడి బామ్మర్ది వెనక్కి విరుచుకుపడ్డాడు. ఎవరూ గమనించలేదు.

“అబ్బాయి ఏం చేస్తున్నాడో.. ఎంక్వయిరీ చేయలేదు.. పనేంటో?” నున్నటి గుండుపాయన వినయంగానే అడిగాడు.

“బిజినెస్... సక్సెస్‌ఫుల్ బిజినెస్... సంవత్సరానికెంత వద్దన్నా లక్షల్లో... నెలకో యాభై వేలేసుకోండి... సీజన్లో లక్ష... మీసాలపులి వాటి చివర్లు మెలిపెడుతూ అనడంతో వాళ్ళందరూ అవాక్కయ్యారు.

“అరె యాద్గిరీ... పిల్లా... ఆస్తీ బాగున్నాయి. కట్నం... లాంఛనాలు సరే... అరె... పచ్చి మంచినీళ్ళయినా ఇవ్వకుండా ఇదేందిరా..!” యాద్గిరి చెవిలో జక్కులోడు నోరు ఇరికించి బహుబాధగా అన్నాడు.

“వారుసరేనంటే సంతోషం... ఎంతైనా పల్లెవాళ్ళం... మర్యాదలంతగా తెలవవాయె!” అమ్మాయి తండ్రి మాట ముగించేలోగానే పెండ్లికూతురు ఒక ప్లాస్టిక్ కేసు నిండుగా రకరకాల కూల్‌డ్రింకులు పట్టుకుని వయ్యారంగా వచ్చి అక్కడ పెట్టింది. బామ్మర్ది ఒక్కసారిగా నోటమాట రాక బిర్రబిగుసుకుపోయాడు. తర్వాత చిందర వందరగా గంతులేసి నానా బీభత్సం చేయడంతో అక్కడున్న వాళ్ళంతా హడలిపోయారు.

“హబ్బా... పెప్సీ... కోలా... హారిబుల్... వామ్మో... ఇవి తాగి బతకాలనే... బుద్ది లేకపోతే సరి.... వాట్నిండా విషం... ఈ పల్లెటూళ్ళక్కూడా పాకినయి... నాకు వాటి పొడ గిట్టదు...!” అరిచాడు. “అదేంటి... అమ్మాయి ఫ్రిజ్జులో పెట్టుకుని పూటకోటి లాగిం చేస్తుందాయె... అందరూ వాటినే తాగుతున్నారాయె...!”

బామ్మర్ది తోక తొక్కిన త్రాచులా ఖస్సుమని లేచాడు... చత్... నాశనం... మొత్తం జనాభా వీటి దెబ్బకు నరాల వ్యాధి... క్యాన్సరు... కిడ్నీ మటాష్...!” రొప్పుతూ చిందులేస్తున్నాడు “వీటివల్ల ఎన్ని జీవితాలో అంధకారం... ఈ సంబంధం ససేమిరా అక్కర్లేదు... ఎన్నయినా చెప్పండి... ఈ డ్రింకులు తాగే పిల్ల నాకవసరం లేదు” కరిచినంత పని చేసి అబ్బాయి చరచర బయటపడ్డాడు. వ్యాను వుస్సురంటూ బయలుదేరింది.

“అదికాదు బావా... నేను వెలగబెట్టేదే ఆ కూల్‌డ్రింకుల హోల్‌సేల్ ఏజెన్సీ వ్యాపారం. మొన్నటి పత్రికల ప్రకటనలతో నిండా మునిగిపోయాను. రిటైల్ వాళ్ళయితే ఈ డ్రింకుల కేసులను వాపసు తెచ్చి గోడౌన్లో పారేశాడు. పది లక్షలు నష్టం... పాతిక లక్షల డిపాజిటు గోవిందా...!” జక్కులోడి బామ్మర్ది వాడి భుజం మీద తలానించి వెక్కుతుంటే జక్కులోడు వ్యాన్లోనే మూర్ఛలోకి జారుకున్నాడు! ●

ఇంతిలేని ఇల్లాం..ం

ఎట్ యువర్ సర్వీస్ అనే ఇంగ్లీషు ముక్క మనకు విరివిగానే తగుల్తూ ఉంటుంది. కేవలం ప్రభుత్వ కార్యాలయాల్లోనే కాకుండా ప్రయివేట్ సంస్థల్లో కూడా ఈ ముక్కకు గిరాకీ ఎక్కువ. మీ సేవకు మేము సిద్ధమనే బోర్డులు గోడలకు తగిలించబడి ఉంటాయి. ఆ బోర్డులు చూచి మనకింత డిమాండా అని ఆశ్చర్యపడి పోయినా - మనకింత మంది సేవకులా అని ఆనందపడిపోయినా తప్పే అవుతుంది. ఎవ్వరూ ఎవ్వరికీ ఫ్రీగా సేవలు చేయడానికి పోటీలు పడరు! కేవలం మర్యాద కోసం - మాట వరసకు - మేము మీకు సేవకులం అంటారు. మనల్ని బుట్టలో వేసుకునేందుకు మీ సేవకు మేము సిద్ధమంటారు. వాళ్ళ వ్యాపారం పది రెట్లు పెంచుకోడానికి ఈ బాపతు చిలకపలుకులు ఉపయోగిస్తారు. అంతే తప్ప మనకు సేవచేసి తరించాలనే ఉద్దేశంతో కానే కాదు. దొరకునా ఇటువంటి సేవా అని ఊరికే ముచ్చట పడేందుక్కాదు. నీకు సేవ చేస్తే నాకేం లాభం అని అడిగే దిక్కుమాలిన రోజులివి! అంచేత ఫ్రీగా సేవలు చేయడానికి ఈ భూలోకంలో ఎవరూ ముందుకు రారు!

సేవలు చేసే మనుషులు ఫ్రీగా దొరకరు. బేరాలాడతారు. చేసిన సేవకు ఛార్జీలు వసూలు చేస్తారు. వళ్ళు పట్టేందుకింత అంటారు. నలుగు పెట్టి స్నానం చేయించేందుకింత అంటారు. మాలీషుకింత. మాలీషుతో పాటు తలంటు కింత అని రేట్లు చెబుతారు. అంతే తప్ప దొరకునా ఇటువంటి సేవా అని చేతులు దులుపుకు వెళ్లి పోరు. వాళ్లు చేసే సేవలకు చెప్పే రేట్లు కూడా మాడు పగిలే లెవెల్లో ఉంటాయి! ఆ ఖర్చుతో ఎంచక్కా మూడు పూట్లా కడుపు నిండా భోంచేయ వచ్చు. భోజనం ముఖ్యమా, మాలీషు ముఖ్యమాని - తెలివైన మనిషి లెక్కలు కట్టి భోజనానికే ఆర్డరిస్తాడు. భోజనం చేస్తే కడుపు నిండొచ్చు! మనసు మాలీషు కూడా కావాలని మారాము చేస్తుంది! అప్పుడో? మాలీషు మాటేమిటి? వళ్లెవరు పడతారు? తల ఎవరు అంటుతారు? ఈ అమాంబాపతు ఖర్చుల్తో బతుకు బండి బోల్తా కొడితే నిలబెట్టేదెవరు?

ఈ ప్రశ్నలన్నిటికీ ఒకే ఒక సమాధానం అర్ధాంగి! పెళ్లి పేరుతో తమ సమస్త సేవలకు మగరాజులు అర్ధాంగిని తెచ్చుకుంటారు. అర్ధాంగి అంటే అర్థం గందరగోళంగా తయారవుతుందేమోనన్న భయంతో సింపులుగా ఆమెకు భార్య అని పేరు పెడతారు. సదరు భార్య చేయవలసిన డ్యూటీలేమిటో మెల్లమెల్లగా బోధిస్తారు. ఆ లిస్టులో వళ్లు పట్టడాలూ.. మాలీషు చేయడాలూ.. తలంటడాలూ వగైరా పనులన్నీ మెల్లిమెల్లిగా చేర్చి - ఆ లిస్టును రోజు రోజుకు పెంచుకు పోతారు. భర్తకు చేసే ఈ సేవలు వేళ ప్రకారం ప్రతి నిత్యం చేస్తుంటే ఆ ఇల్లాలు ఇంటికి దీపమవుతుందని ఫలానా దిక్కుమాలిన పుణ్య గ్రంథంలో ఫలానా ఫలానా చెత్త చాప్టర్లలో చెప్పబడిందని చెప్పి నమ్మిస్తారు. ఆవిడ నమ్ముతుంది. కామోలనుకుంటుంది. తన విధులు విస్మరిస్తే పుట్ట గతులుండవని భయపడుతుంది. అందువల్ల శ్రీవారి కంటికి గంగి గోవు మాదిరి కనిపిస్తుంది! ఆమెను ఆ విధంగా తయారు చేసింది శ్రీవారే!

భార్య అనే పదానికి మీనింగు చెప్పమని అతని అంతరాత్మ అడిగినప్పుడు - తడబడకుండా - ఇంటి పనితో పాటు భర్తకు సేవ చేసే అద్భుత యంత్రమని చెబుతాడు. మంచం దిగిన మారాజు ఆఫీసుకు వెళ్లేంత వరకూ ఆ ఇల్లాలు అతనికి ఏదో సేవ చేస్తూనే ఉంటుంది. ఆ సేవలన్నీ అతనికి సర్వసాధారణంగా కనిపిస్తుంటాయి. ఆఫ్టరాల్‌గా అనిపిస్తుంటాయి. అవన్నీ చాలా సింపులు పనులని అతని ఉద్దేశం! అతను ఆఫీసులో రాసే ఫైళ్ళ ముందు - ఆమె ఇంటోచేసే చాకిరీ చెప్పుకో తగ్గది కానేకాదని అతని అభిప్రాయం. అందువల్ల ఆమె కష్టసుఖాలను అతను పట్టించుకోడు. వంటో నలతగా ఉందంటే మాత్ర మింగమంటాడు. నడుం నొప్పిగా ఉందంటే అమృతాంజనం రాసుకోమంటాడు. అన్ని నొప్పులకు బాగా సూటయ్యే మందు అమృతాంజనమొక్కటేనని - అమృతాంజనం ఏజంటు మాదిరి ప్రకటిస్తారు!

ఆఫీసులో అతనికి సెలవలుంటాయి. ఆ సెలవలు - అతని లక్కు బాగుంటే - వరసగా తగులుకుంటాయి. ఆ సెలవల్తో పాటు అవసరార్థం తాను పెట్టుకునే సెలవలు కూడా ఉంటాయి! ఇల్లాంటి ఏర్పాట్లు ఇంటో ఇల్లాలికి ఉండదు. అన్ని రోజులూ ఆమెకు పని రోజులే! సెలవు మాట దేవుడెరుగు! క్షణం పాటు రెస్టు కూడా దొరకదు. ఎంత సేపటికీ ఇంటి పనీ భర్త పనీ పిల్లల పనీ - ఇలాగ అనేకమైన పనుల్తో ఊపిరాడని పని మనిషాయె! ఆమె దయవల్ల ఇంటిల్లిపాదీ సుఖ పడుతున్నట్లు అతను గమనించలేదు! ఈ దశలో ఆమె పుట్టింటికి అత్యవసరంగా వెళ్లవలసి ఉంటుంది. వెళ్లక తప్పని పరిస్థితుల్లో వెళుతుంది!

ఆమె పుట్టింటికి వెళ్లేకగాని అతనికి అసలుసిసలు అవస్థలేమిటో తెలిసిరావు. నిద్ర లేచీలేవంగానే ఈతి బాధలు తగులుకుంటాయి. తానే స్వయంగా మంచం దిగి నీళ్ళు పట్టుకోవాలి. తానే స్వయంగా షేవింగు సెట్టు వెతుక్కోవాలి. పాత బ్లేడుతో అవస్థ పడాలి. దవడ మీద గాటు పడితే ఓర్చుకోవాలి. ఆ మంటతోనే చన్నీళ్లతో జలకాలాడాలి. ఆనక వంట ప్రయత్నం ప్రారంభించాలి. పొయ్యి మీద ఎన్ని నీళ్ళు పెట్టాలో, అందులో బియ్యపు గింజలెన్ని వేయాలో - ప్రాక్టీసుకు అంతరాయం కలగడం వల్ల - మరిచి పోయి ఉంటాడు. ఎంత వేడిలో ఎంత పప్పు ఎంత సేపు ఉడకబెట్టాలో గుర్తుకు రాదు. అందులో ఎంత ఉప్పు వడ్డించాలో మెదడుకు తట్టదు. హోటలు తిండి పడదు. చెయ్యి కాల్చుకుందామంటే కుదరదు. అవతల ఆఫీసు టైం అల్లరి పెడుతుంది. ఇవతల పెద్ద పిల్లవాడు స్కూలుకు వెళ్లే ప్రయత్నంలో తండ్రిని గుంజీళ్లు తీయిస్తుంటాడు. వాడికి అన్నం పెట్టనూ లేడు. స్కూలుకు పంపనూలేడు. అప్పుడనుకుంటాడు - అన్నపూర్ణా నువ్వు లేని ఇల్లు నా ఎదలో ముల్లు అని! ●

* గౌటి సత్యనారాయణ

నాగార్జునసాగర్ అందాలు చూడాలంటే ప్రత్యక్షంగా రాత్రి సమయంలో 'పైలాన్' స్తంభం దగ్గిర కూచుంటే చాలు - మానవ నిర్మిత ఆ జలాశయపు పరవళ్ళు... చిందులు... శాంత గంభీరంగా బయటకు వచ్చే నీటితో దీపాల కాంతి ప్రతిఫలిస్తూ మనల్ని మరోలోకంలోకి కాసేపు తీసుకుపోతుంది. అయితే నేడు అధికారుల నిర్లక్ష్యం మూలంగా డ్యాంపై చీకటి అలముకొంది.



అందాలు చిందే నాగార్జునసాగర్

ప్రపంచంలోనే పొడవైన రాతి ఆనకట్టలతో మొదటిస్థానాన్ని, పురావస్తు ఐలాండ్లు మ్యూజియాలలో రెండోస్థానాన్ని, మానవ నిర్మిత జలాశయాల్లో మూడో స్థానాన్ని కలిగి ఉన్న ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ టూరిస్టులను మరింతగా ఆకట్టుకోనుంది. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ


శాంతిసిరి లాంచీ దృశ్యం.

ఇందుకుగాను నాగార్జునసాగర్‌లో కోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యంగా సాగర్ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుని ఆహ్లాదానికి గురి చేసే నాగార్జునకొండకు లాంచీ ప్రయాణం ప్రయాణికులకు ఎంతో ఆనందాన్నిస్తుంది. ఇందుకోసం పర్యాటక శాఖ నిర్మాణం చేసిన "శాంతిసిరి" అనే నూతన క్రూయిజర్‌లాంచీ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. 150 సీట్లు కలిగి వీడియో, ఆడియో సిస్టమ్‌లతో, డాన్సింగ్ స్టేజీ ఉన్న ఈ లాంచీ పర్యాటకులకు ముఖ్య ఆకర్షణగా మారింది. ఈ లాంచీలో జలాశయంలో విహరిస్తుంటే కలిగే సంతోషం అనుభవించాలే గాని మాటల్లో చెప్పలేనిది. ఈ శాంతిసిరిలో నాగార్జునకొండ సందర్శించాలంటే పెద్దలు 60 రూపాయలు , పిల్లలు 40 రూపాయలు టికెట్టు తీసుకోవాల్సి వస్తుంది. సాగర్ లోని లాంచీ యూనిట్‌కి ఈ శాంతి సిరే పర్యాటకుల నుండి డబ్బును అధికంగా వసూలు చేసి పెడుతోంది. ఈ లాంచీ వినియోగం లోకి రాక ముందు 'అగస్త్య' అనే లాంచీ యూనిట్ గుండె కాయగా ఉండేది. ప్రస్తుతం అగస్త్య మరికొన్ని లాంచీలు కొత్త హంగులతో సందర్శకులకు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాక లాంచీ యూనిట్ వద్దే లాంచీలు ఆపుకోవడానికి కోటి అరవై లక్షల రూపాయల వ్యయంతో "జెట్టీ" నిర్మాణం కూడా జరుగుతోంది. లాంచీ యూనిట్‌లోనే సందర్శకుల సౌలభ్యం కోసం విజిటర్స్ లాంజ్‌ని నిర్మిస్తోంది.

నాగార్జునసాగర్ సందర్శకుల ఆహ్లాదానికి సాగర్ ప్రాజెక్టు వారు పార్కులను కూడా అభివృద్ధి పరుస్తున్నారు. ఎస్.బి.హెచ్. పార్కు వ్యూపాయింట్ పార్కుతోపాటు మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో 1955 డిసెంబర్ 10వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ వేసినటువంటి (పునాదిరాయి ఫౌండేషన్ పిల్లర్) పార్కును అభివృద్ధి పరుస్తున్నారు. దేశంలోనే ప్రసిద్ధి చెందిన డ్యాంలో ఒకటైన నాగార్జునసాగర్ డ్యాంపై రాత్రివేళల్లో లైట్లు లేకపోవడం సందర్శకులను, స్థానికులను నిరాశ పరుస్తోంది. ఈ విషయంలో సాగర్ ప్రాజెక్టు అధికారులు శ్రద్ధ తీసుకుంటే డ్యాంకున్న వెలితి తీరుతుంది. నాగార్జునసాగర్ కొత్త హంగులతో పర్యాటకులను మరింతగా ఆకట్టుకొని ఖ్యాతిపొందాలని ఆశిద్దాం. ●

✻ కె.లచ్చయ్య

పుస్తకాలు చదివి యోగా పోటీల్లో పాల్గొన్న కిష్టయ్యకు తాను ప్రదర్శించే ఆసనాల పేర్లు తెలియకున్నా సీనియర్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు!. 2000లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు!!. ఫిబ్రవరి, 2002లో హైదరాబాద్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని ఆరవ స్థానాన్ని సాధించాడు!!!.



అభినవ ఏకలవ్యుడు

వావిల కిష్టయ్య

అభినవ ఏకలవ్యుడు వావిల కిష్టయ్య. ఇతను యోగాలో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్నాడు. హైదరాబాద్‌లో ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్‌లో పలువురు ఎమ్మెల్యేలకు, నాయకులకు యోగా శిక్షణ అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రశంసలందుకున్నాడు. పుస్తకాలు చదివి యోగ సాధనం చేస్తూ అంచెలంచెలుగా ఎదిగిన కిష్టయ్య కరీంనగర్ జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందినవాడు. ఇతను 1974లో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. మారుమూల ప్రాంతంలో పుట్టి తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకోవాలన్న తపన అతన్ని ఒక్కొక్క మెట్టు ఎక్కించి, జాతీయ స్థాయిలో మేటి క్రీడాకారునిగా నిలబెట్టింది. సాధారణంగా యోగ గురు ముఖంగా నేర్చుకుంటే తప్ప ప్రావీణ్యత సంపాదించలేమని పలువురి విశ్వాసం. ఈ సంప్రదాయాన్ని బద్దలు కొట్టి మనిషి దేన్నైనా సాధించాలంటే కృషి, పట్టుదల తప్ప మరేవీ అక్కరలేదని నిరూపించాడు కిష్టయ్య. చిన్ననాటి నుండి కరాటేపై ఆసక్తి ఉన్న కిష్టయ్య పత్రికల్లో, పుస్తకాల్లో వచ్చే యోగకు సంబంధించిన పాఠాలను అనుసరిస్తూ సాధన ప్రారంభించాడు. కొన్ని రోజులకు మండలంలోని బోర్లగూడెంలో ప్రయివేటు పాఠశాల స్థాపించి ఉచితంగా పిల్లలకు విద్యను అందించేందుకు పూనుకున్నాడు. తాను సాధన చేస్తూ, పిల్లలకు నేర్పుతూ యోగ ప్రాక్టీసు కొనసాగించాడు. కొన్ని సంవత్సరాల్లో అతను యోగాలో ప్రావీణ్యతను సాధించాడు. తాను ప్రదర్శించే ఆసనాల పేర్లు తెలియకున్నా 1998లో కరీంనగర్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో సీనియర్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. యోగ జిల్లా అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేసిన సిద్ధారెడ్డి కిష్టయ్య ప్రతిభను గుర్తించి అతను ప్రదర్శించిన ఆసనాలను పేర్లతో వివరించారు. అదే సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఆరో స్థానాన్ని సాధించాడు. 1999లో భీమవరంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో కాంస్యపతకాన్ని సాధించాడు. హర్యానాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి ప్రశంసలు పొందాడు. 2000లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పానిపట్‌లో అదే సంవత్సరం జరిగిన జాతీయ పోటీల్లో ఏడో స్థానాన్ని సాధించాడు.

కిష్టయ్య తన విద్యకు సార్థకత రావాలనే సంకల్పంతో సర్టిఫికెట్ కోర్సు చేయాలని నిర్ణయించాడు. పతకాలను సాధించడమే కాకుండా మారుమూల ప్రాంతంలో తాను అభ్యసించిన విద్యను పలువురికి అందించాలన్న తాపత్రయం కూడా అతన్ని సర్టిఫికెట్ కోర్సు చదివేందుకు ఉసిగొల్పింది. దీంతో తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సులో చేరాడు. తోటి విద్యార్థులకు ఒకవైపు యోగా శిక్షణ ఇస్తూ మరోవైపు తన సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసినట్లు కిష్టయ్య వివరించాడు. 2002, ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని ఆరవ స్థానాన్ని సాధించాడు.

సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన కిష్టయ్య తాను నేర్చుకున్న విద్యను జిల్లాలో చాలామందికి అందిస్తున్నాడు. ఒక మారుమూల ప్రాంతం నుండి యోగ విద్యలో జాతీయ స్థాయికి ఎదిగిన కిష్టయ్యకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల నుండి ఎటువంటి ఆర్థిక సహాయంలేదు. కిష్టయ్య సేవలు అడవికాచిన వెన్నెల కాకుండా ప్రభుత్వం క్రీడా పథకం ద్వారా ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు రావచ్చని స్థానికులు భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత శిక్షణతో అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపి దేశానికి పేరు తెస్తానని కిష్టయ్య ప్రజాశక్తితో అన్నాడు. క్రీడాకారులకు ఆత్మవిశ్వాసం పెంచే యోగా తరగతులను నిర్వహించేందుకు ప్రభుత్వం తనలాంటి వారికి అవకాశం కల్పించాలని అన్నాడు. క్రీడా స్ఫూర్తితో ఆర్థిక సహాయం అందిస్తే మరెన్నో విజయాలు సాధించగలనంటున్నాడు ఈ కిష్టయ్య. ◆

"నువ్వు జోగినివి. నీ బిడ్డని జోగు జేస్తివి. మల్లదాన్ని ఎవనికో ఒకనికి కన్నెరికం పెట్టకుండా లగ్గం జేత్తనని సురూ జేత్తన్నవంట! గిదేంది యెవ్వారం?" ఉపేంద్రయ్య దొర ఉగ్రస్వరూపం ప్రదర్శించాడు.

"గా పోరి కన్నెరికానికి కాయిష్ పడతలేద్దొర! లగ్గం జెయ్యవని లవులొల్ల జేత్తున్నది మల్ల! అందరి లెక్క తను గూడ సంసారం జేసుకుంటనంటున్నది!" సైదమ్మ బిక్కుబిక్కుమంటూ జవాబు చెప్పింది.

జోగు పడుచు

"ఏంది మల్ల నఖరాలు జేస్తున్నరు? జోగినులై నోళ్ళు మల్ల జోగిన్ల లెక్కనుండాలె! అదిడిసి పెట్టి, లగ్గయిడి, సంసారంల దిగుడేంది? అట్ల జేస్తె అటెంక ఎల్లమ్మ దేవత ఊకుంటద? ఉగ్రమొచ్చి, ఊరందర్ని, ఊడ్చి పెడ్తది' ఏందనుకుంటుందరు? మీ ఒక్కళ్ళ గురించి ఈడందరికి ముష్కిలొస్తది' గట్లయితే, కుదరది మల్ల! ఇదుగో నేను మల్ల మంచిగ జెప్తున్న ఎప్పటిలెక్క సక్కంగ నడుసుకోండ్రి! లగ్గం గిగ్గం అన్నరొ మల్ల మీ లగ్గం సరింగ జేస్త! కాస్త కడ్పుల ఫికర్ పెట్టుకోని బతుకుండ్రి! ఈ ఉపేంద్రయ్య దొరంటె ఎవరనుకుంటుండ్రొమల్ల?" అంటూ ఉపేంద్రయ్య దొర చిందులు తొక్కాడు.

సైదమ్మ కిక్కురుమనలేదు. తలొంచుకు గడ్ల నీరు గుక్కుకొంటూ, చీర కొంగు చేతితో మెలివేస్తూ, కాలిబొటన వేలితో నేల మీద గీస్తూ దీనంగా ఉండిపోయింది.

"నేను సెప్పింది బుర్రకెక్కిందా? గట్ల నడుసుకోండ్రి! లేకుంటె మల్ల నేనేం జేస్తనో నాకే తెల్వది! ఇన్నావా సైదీ! ఖబడ్దార్!" అంటూ పులిలా గర్జించి భయంకరంగా అడుగులు వేసుకొంటో రచ్చబండ దగ్గర్నుంచి తన గడీవైపు కదిలిపోయాను.

అక్కడ గుమికూడిన ఊరిజనం రకరకాల ఎకసక్కెలతో, హావభావాలతో కోలాహలంగా వెళ్ళిపోయారు. ఒక్కరూ సైదమ్మ పక్క మాట్లాడలేదు.

సైదమ్మ గుండె ఒక్కసారి గతుక్కుమన్నది. కళ్ళుగిర్రున తిరిగి చీకట్లు కమ్ముతుండగా, ఎలాగో నిలదొక్కుకుని, భారంగా కదిలి ఇంటివైపు దారి తీసింది.

ఇది ఆంధ్రదేశంలో అతి వెనుకబడ్డ జిల్లా , ఇంకా నెనుకబడ్డ ప్రాంతం. అందులో అది మరీ మారుమూల కుగ్రామం. అక్షరాస్యతకు అవకాశం లేని, అస్పృశ్యతకు మాత్రం అగ్రతాంబూలమైన ఆ గ్రామం కొందరి దృష్టిలో మాత్రం ఎంతో ఆదర్శవంతమైంది. ప్రశాంతతకు, ప్రకృతి దృశ్యాలకు నిలయమైన శాంతినికేతనమని ఆ పల్లెను వర్ణిస్తుంటారు నాయకులూ, పండితులూ. అలాంటి ఆ పల్లెలో రోజూ రెక్కాడితేగాని, డొక్కాడని అతి నికృష్ట జీవులైన నిమ్న జాతుల వాళ్ళే ఎక్కువ. అందులో అతిహీనదీన జీవితం గడుపుతున్న జోగు వనిత సైదమ్మ!

ఆమె యుక్తవయస్కురాలైన సంవత్సరమే ఆ ప్రాంతంలో అనావృష్టి తటస్థించింది. అందువల్ల పంటలు పండలేదు. ఎక్కడా లేని కరువు తాండవించింది. దాంతో బాటే అంటు వ్యాధులు ప్రబలిపోయాయి. ఊరంతా గగ్గోలు పుట్టింది. ఎక్కడ విన్నా హాహాకారాలు, ఆక్రందనలు మిన్ను ముట్టాయి. ప్రజలు విపరీతంగా బేజారెత్తి పోయారు.

సహజంగానే ఆ సమయంలో ఊరిదేవతలకు పూనకాలు వచ్చాయి. అరిష్టాలు పోవాలంటే ఎల్లమ్మ దేవతకి కన్యల్ని జోగు చెయ్యడమే ఏకైక పరిష్కారమన్నారు. తాత్సారం జరిగితే ఇంకెన్నో ఉపద్రవాలు జరుగుతాయన్నారు.

ఇంకేముంది? కొందరు ఐచ్ఛికంగా, మరికొందరు పెత్తందార్ల ప్రోత్సాహ, పోద్బలాల వల్ల తమ బిడ్డల్ని జోగు చెయ్యడం సాగించారు అక్కడి దళిత వర్గాల ప్రజలు. ఆ పరిస్థితులలోనే సైదమ్మ కూడా జోగు చెయ్యబడింది.

అప్పుడు ఊళ్ళో గొప్ప ఉత్సవం జరిగింది. సారాలు తాగారు. వేటలు కోశారు. మద్యమాంసాలతో మనుషులు మత్తెక్కి పోయారు. పడుచుల్ని అలంకరించి, పెత్తందార్లూ ప్రజలూ పెద్ద ఊరేగింపుగా గ్రామ దేవత ఎల్లమ్మ గుడికి తీసుకుపోయారు. అక్కడ ఆచారం ప్రకారం 'పోతురాజు' పుల్లయ్య ఆ పడుచుల మెడల్లో తాలిబొట్లు కట్టాడు. ఊరిజనం దగ్గరుండి ఆర్భాటం, ఆవేశంగా ఆ తతంగమంతా కోలాహలంగా జరిపించారు.

ఆ విధంగా ఆ అభాగినులంతా ఆ గ్రామ అరిష్టాలన్నీ తొలగించే పవిత్ర జోగినులయ్యారు. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళందరూ ఊకుమ్మడిగా

ఊరందరికీ ఉంపుడుగత్తెలయ్యారు.

ఈ జోగినీ ఆచారం ఆ ప్రాంతంలో అధికంగానే ఉంది. అందరి మన్ననలూ పొందుతూనే ఉంది.

జోగిని అయిన స్త్రీ అన్ని శుభకార్యాల్లోనూ ముత్తయిదువుగా గౌరవింపబడుతుంది. ఆమె జీవించినంతకాలం వైధవ్యమంటూ ఉండదు. చిన్నతనంలోనూ, యుక్త వయస్సులోనూ కన్యల్ని జోగు చేస్తారు. జోగు చేసిన తర్వాత పుష్పవతులయ్యాక ఎవరితోనైనా వారికి కన్నెరికం జరిపిస్తారు. జోగినైన ఆమె ఒకరికో, కొందరికో భోగవస్తువుగా పనికొస్తుంది.

జోగిని సంతానం అందుకు కారకుడైన తండ్రి పేర గుర్తింపబడదు. తల్లిపేరనే పిలవబడుతుంది. జోగిని సంతానం సాధారణంగా మళ్ళీ జోగు చేయబడుతుంది. లేదా వివాహం చేసుకుంటే, మరో జోగినుల సంతానంతోనే సంబంధం కుదుర్చుకోవలసి ఉంటుంది.

జోగినులు శుభకార్యాల్లోనే కాకుండా, మనుషులు చనిపోయినప్పుడు, ఆ కర్మకాండలో తప్పకుండా పాల్గొనవలసి ఉంటుంది. శవాన్ని ఇంటి నుంచి శ్మశాన వాటికకు తీసుకుపోయే వరకూ ఆ శవ వాహనం ముందు నాట్యం చెయ్యాలి. ఇదో భయంకర అనుభవం వాళ్ళకి.

జోగినులకు తమ తల్లిదండ్రుల్ని సంరక్షించవలసిన బాధ్యత ఉంటుంది. అందుకే కొందరు తల్లిదండ్రులు, అందరూ ఆడసంతానం కలిగిన వాళ్ళు, తమ బిడ్డల్లో ఒకమ్మాయిని జోగు చేస్తుంటారు వృద్ధాప్యంలో తమను కనిపెట్టి పోషించడానికి.

జోగినులైన వాళ్ళు ఇతరులతో వివాహానికి ఒప్పుకోరు. అది యల్లమ్మ తల్లి పట్ల అపచారంగా భావిస్తారు. అది మూఢనమ్మకమో లేక తమ గ్రామ దేవత ఎడల అచంచల విశ్వాసమో ఎవరికీ అర్థం కాదు.

జోగినుల్లో చాలా మంది తాగుడుకూ, వ్యసనాలకూ అలవాటు పడి రోగాలతో రొష్టులతో తమ ఒళ్ళు గుల్ల చేసుకుంటారు. ఏ ఒకరిద్దరో తెలివిగా ప్రవర్తించి, ఏకొంతో కూడబెట్టుకుంటారు. లేకుంటే మళ్ళీ తమ కూతుళ్లను జోగుచేసి తమ వృద్ధాప్యం గడుపుకుంటారు. ఇదొక విషవలయం!

సైదమ్మ కూడా మొదట్లో అందరిలాగే ఈ జోగినీ పద్ధతిని పవిత్ర సంప్రదాయం లాగే భావించింది. కాని క్రమక్రమంగా అందులోని అవినీతికి, అనాచారానికీ, బానిసత్వానికీ, బాధలకీ ఆమె తల్లడిల్లిపోయింది. ఆ ఆచారం మీద, ఆ జీవితం మీద అసహ్యం, ఆగ్రహం వేసుకొచ్చాయి. అందుకే ఈ అర్థరహితమైన, అవినీతికరమైన జోగినీ విధానాన్ని నిరసించి, తన కూతురుకు వివాహం జరిపించి, కులస్త్రీగా తీర్చిదిద్దాలని ఆమె నిర్ణయించుకుంది. తన జీవితం లాగే, ఆమె జీవితం కూడా అన్యాయం కాకూడదని ఆమె తలపోసింది!

ఆమె సత్సంకల్పం సఫలమయ్యే సూచన ఈ మధ్యే ఎదురైంది. సరిహద్దు జిల్లాలోని ఒక సహృదయుడైన దళిత యువకుడు తన కూతురు పుష్పని పెళ్ళాడేందుకు ముందుకు వచ్చాడు!

పుష్ప ఈ నడుమనే పుష్పవతైంది. సహజంగా ఆమె అందమైంది కావడం వల్ల, ఈ వయసు వసంతంలో మరింత ఆకర్షణీయంగా తయారైంది. అంచేత ఈ మధ్య అందరికళ్ళూ ఆమె మీదనే పడుతున్నాయి. ఒకరిద్దరు దొరలు, ఆమె కన్నెరికం జరిపించవలసిందిగా సూచించి, హెచ్చరించారు కూడా.

పుష్ప ఎనిమిదో సంవత్సరంలో ఉండగానే ఊరి పెద్దల ఆదేశానుసారం ఆమెకు జోగు చేయించింది సైదమ్మ. అప్పట్లో అంతకంటే గత్యంతరం లేకపోయింది. అప్పుడేమో ఆమెకి ఎక్కడలేని జబ్బు చేసింది. ఊరిలో అంటు వ్యాధులు, అగ్ని ప్రమాదాలు అలముకొన్నాయి. ప్రజాజీవితం అల్లకల్లోలమైపోయింది. ఆ పరిస్థితిలో తన మానసిక బలహీనత వల్ల, గ్రామస్తుల ప్రోద్బలం వల్ల అన్నెంపున్నెం ఎరుగని పుష్పని ఎల్లమ్మ తల్లిపేర జోగు చేసి కొంతకుదుట పడింది.

కాని, ఆ తరువాత క్రమంగా తన ఉద్దేశంలో మార్పు వచ్చింది. తన ఒక్కగానొక్క సంతానాన్ని జంతు ప్రవృత్తిగల ఈ పెత్తందార్ల పైశాచిక ప్రవృత్తికి జోగినీ ఆచారం పేర బలిచేయకూడదనిపించింది. మనసు దిటవు చేసుకుంది. మనువు కోసం రహస్యంగా ప్రయత్నాలు సాగించింది. అందుకు ప్రతిఫలంగా అన్ని విధాలా యోగ్యుడుగా కనిపిస్తున్న శంకర్, పక్క జిల్లా నుంచి వచ్చి తమ పక్క గ్రామంలో ఉంటూ, ఈ ప్రాంతంలో ఆయిల్ ఇంజన్లు, కరెంటు మోటార్లు రిపేర్ చేస్తూ తమకు పరిచయమై, తమ కుటుంబంతో బాగా సన్నిహితమైపోయాడు. అతని అండతో, అతని నీడలో తన కూతురు జీవితం సుఖంగా, భద్రంగా ఉండగలదనే భరోసా సైదమ్మకు ఈనాటికి కలిగింది. ఆ ధైర్యంతో ఉండగా ఈ విషయం, ఈ ఊళ్ళో ఎలాగో బయటికి పొక్కింది. అప్పటి నుంచీ కొందరు ఇరుగుపొరుగు వాళ్ళు

“మూర్తీభవించిన శోక మూర్తిలా గుమ్మంలో అడుగు పెట్టిన తల్లి వాలకం చూసిన పుష్ప ఒక్కసారి నిర్ఘాంతపోయింది. అమాంతం ఒక్క అంగలో వెళ్ళి బావురుమని తల్లిని కావలించు కుంది! ఆమె కూడా భోరు మంటూ, కూతురును అక్కున చేర్చుకుంది!”

పరోక్షంగా, ప్రత్యక్షంగా ఏవేవో వ్యాఖ్యానాలు చేస్తున్నారు ఇందుకు వ్యతిరేకంగా. సమయం చూసుకుని సాధ్యమైనంత త్వరలో రహస్యంగా ఎక్కడన్నా బయట పుష్పా శంకరుల వివాహం జరిపించాలని సైదమ్మ ఊహ! అందుకనుగుణంగానే శంకర్ కూడా ఆలోచిస్తూ ఉన్నాడు.

ఇంతలోనే ఇందుకు విఘాతంగా ఉపేంద్రయ్య దొర ఈనాడు తనను రచ్చబండ వద్దకి పిలిపించి హెచ్చరించడం సైదమ్మకు గుండెల్లో పిడుగు పడ్డట్లయింది. ఆమె మనసు అల్లకల్లోలమైపోయింది. భరించలేని దుఃఖంతో, ఆందోళనతో ఎట్లాగో ఇంటికి చేరిందామె.

మూర్తీభవించిన శోకమూర్తిలా గుమ్మంలో అడుగు పెట్టిన తల్లి వాలకం చూసిన పుష్ప ఒక్కసారి నిర్ఘాంతపోయింది. అమాంతం ఒక్క అంగలో వెళ్ళి బావురుమని తల్లిని కావలించుకుంది! ఆమె కూడా భోరుమంటూ, కూతురును అక్కున చేర్చుకుంది!

ఇద్దరూ అలా అవ్యక్తమైన భయంతో, బాధతో వెక్కి వెక్కి ఏడ్వడం మొదలు పెట్టారు. ఇంతలో అక్కడికి వచ్చిన శంకర్ ఆ దృశ్యం చూసి మరింత కంగారు పడ్డాడు. అతన్ని చూసి ఆ తల్లీ కూతుళ్ళు మరింత గట్టిగా ఏడ్వసాగారు.

‘ఎందుకేడుస్తున్నారు! ఇప్పుడేం జరిగింది! అన్నిటికీ నేనున్నాగా! ధైర్యంగా ఉండండి! నాకు చెప్పండి!” అని వాళ్ళను విడదీసి ఊరడించి అడిగాడు.

సైదమ్మ రచ్చబండ వద్ద జరిగిందంతా చెప్పింది నెమ్మదిగా.

“ఈ ఉపేంద్రయ్య దొరగానీ, ఇంకెవరుగానీ మా పెళ్లిని ఆపలేరు. జోగినులైన వాళ్ళు వివాహం చేసుకోగూడదని చెప్పడానికి వీళ్ళెవరు? ఈ జోగినీ విధానం దురాచారం. దీనిని రూపుమాపాలనే నేనీ పెళ్ళికి సిద్ధపడ్డాను. మీరు ధైర్యంగా ఉండండి! పుష్పతో నా వివాహం తప్పకుండా జరిగి తీరుతుంది! ఎవరడ్డు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు” అన్నాడు శంకర్ ఎంతో ధైర్యంగా.

పుష్పా, సైదమ్మా తమ ఆందోళన నుంచి తేరుకుని, అతనివైపు ఆనందంగా చూశారు. అతనా సమయంలో వాళ్లకి కొండంత అండగా అనిపించాడు. అతని మీద ఇదవరకటి కంటే కూడా ఎక్కువ ఆదరణ, ఆప్యాయత, గౌరవం, ప్రేమ, సద్భావం జనించాయి వాళ్లకి.

శంకర్ ఒకసారి తన జిల్లాకు పోయి, తన వాళ్ళతో ఈ పెళ్ళి గురించి చెప్పి ప్రయత్నాలు చేసుకొని వస్తానని వాళ్ళ వద్ద సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. ఆ తల్లీ బిడ్డలు ఆత్మవిశ్వాసంతో ఊపిరి పీల్చుకున్నారు.

శంకర్ త్వరలోనే తన స్వస్థలం నుంచి తిరిగి వచ్చాడు. ఇదవరకు అనుకున్నట్లుగా తమ పెళ్ళి వేరేచోట, ఈ ఊరివాళ్ళకి తెలియకుండా రహస్యంగా జరుపుకోవాలని గాక, ఇప్పుడు ఈ ఊళ్ళోనే బహిరంగంగా, అందరి ఎదుటా బాహాటంగానే జరుపుకోవాలని తలపెట్టినట్లు శంకర్ తన నిర్ణయం తెలియజేశాడు. సైదమ్మా, పుష్ప అందుకు భయపడ్డారు. కాని ఇలాంటి ఆదర్శ వివాహం, ఇలా బహిరంగంగా ఇక్కడే జరగాలని, ఇలా జరిగితే ఇక్కడి జోగినుల్లో చైతన్యం వస్తుందనీ, ఇక్కడి ప్రజలూ, పెత్తందార్లు తమ వైఖరి మార్చుకుంటారనీ -తన అభిప్రాయం వెల్లడించాడు. తమకండగా తన మిత్రులంతా వస్తారనీ, తమ పెళ్లి నిర్విఘ్నంగా జరిపిస్తారనీ, ఎంతో ఆత్మవిశ్వాసంగా అన్నాడు. తల్లీ కూతుళ్ళు దైవం మీద భారం వేసి ధైర్యంగా నిలబడ్డారు.

పెళ్ళి ముహూర్తం నిర్ణయమైంది. శంకర్ మిత్రులు పోలీసులతో అప్పుడే వచ్చారు. పెళ్ళి పనులు చకచకా జరిగిపోతున్నాయి. ఈ ప్రయత్నం కొందరికి వింతగా, మరికొందరికి కోపకారణంగా ఉంది. కొందరు సానుభూతిపరులు చాటుమాటుగా వారికి సహకారం అందిస్తున్నారు. మరికొందరు అసూయపరులు వాళ్ళని ఈసడిస్తూనే ఉన్నారు. ఆఖరు ప్రయత్నంగా తమకులం వాళ్ళు, పెత్తందార్ల ప్రోత్సాహంతో సైదమ్మను మరోసారి హెచ్చరించి చూశారు. కాని ఆమె వాళ్ళ మాట వినలేదు. అందుకని ఆమెజిరి కులం నుంచి కూడా వెలివేశారు. అయినప్పటికీ ఆమె భయపడలేదు. ఈ పెళ్లి గనక అయితే ఈ ఊరు విడిచి వెళ్ళి మరో చోటైనా బతకవచ్చుననుకుంది. అన్నింటికీ అండగా తమకు శంకరున్నాడు అని భావించింది.

పచ్చని మామిడాకు తోరణాలుకట్టారు. రంగురంగుల కలర్ పేపర్లు కత్తిరించి అందంగా అలంకరించారు. పెళ్లి పందిరి ఉత్సాహవంతులైన ఆహ్వానితులతోటి, ఉద్వేగ భరితమైన మంగళవాద్యాల తోటి మారుమోగిపోతోంది. పురోహితుడు పెళ్ళి తంతు జరిపిస్తున్నాడు. పెళ్ళి కళతో కళ్యాణమూర్తులుగా తన చిరకాల సువర్ణ స్వప్నం సఫలమవుతున్నందుకు ఆనంద బాష్పాలు రాలుస్తోంది సైదమ్మ!. ●

అమ్మ చెప్పిన కతలు

రచన : బమ్మిడి సరోజిని, జగదీశ్వరరావు; వెల : 90/-; ప్రతులకు : 1. తథాగత ప్రచురణలు, కేరాఫ్ 354, ఎల్.ఐ.జి.ఎచ్.కాలనీ, మౌలాలీ, హైదరాబాద్ - 500 040 2. దిశ, నవోదయ, సహచర, మైత్రి,విశాలాంధ్ర వంటి అన్ని ప్రముఖ పుస్తకాల షాపుల్లో ఇది లభ్యమవుతుంది.

అమ్మలు తప్పక చదవాల్సిన కథలు

కథలన్నీ సినిమా, టీవీ సీరియళ్ళ మయమై పోయిన ప్రస్తుత తరుణంలో మంచి కథలు అమ్మలకు రావడంలేదు, పిల్లలకు చెప్పడంలేదు. మా చిన్నతనంలో అంటే టీవీలు అంతగా అందుబాటులో లేని కాలంలో అమ్మ చెప్పే కథలంటే చెవికోసుకునే వాళ్ళం. అమ్మలే కాదు, బామ్మలు, తాతయ్యలు చివరకు ఒకటి, రెండవ తరగతి పుస్తకాల్లో కూడా పిల్లలకు 'విషయా'లను తెలియజెప్పే కథలుండేవి. ఆ కాలంలో రామాయణం, మహాభారతం నుంచీ మొదలుకుని పిట్టకథలు, మేథకు పదును పెట్టే కథలు, పిల్లలకు సంతోషాన్నిచ్చే కథలు చెప్పేవారు. అవి పలురకాలుగా పిల్లల ఎదుగుదలకు పనికి వచ్చేవి. బడికి వెళ్ళి రాగానే ఆటలతో పాటు పిల్లలంతా ఒక చోట కూర్చుని చందమామ, బాలమిత్రల్లో వచ్చే కథలను చెప్పుకుంటూ కొత్త కొత్త విషయాలను నేర్చుకునేవారు.

ఇప్పటి తరంలో పిల్లలకు కథలు చెప్పే అవసరం పెద్దలకు రావడంలేదు. అందుకే కొందరు తల్లిదండ్రులకు అసలు కథలే రావడం లేదు. అయినా కొందరు పిల్లలు 'స్టోరీ'లు చెప్పమని అడుగుతూనే ఉంటారు. కొందరు గడుగ్గాయిలైతే 'నేనో టోరీ చెప్పనా?' అని పెద్దలనే అడుగుతున్నారు. మనం 'ఊc' కొడితే 'కలవారి కోడలులో ఒక ఆంటీ ఉంటుంది. ఆమెకు కొడుకున్నాడు. వాడు ఒక అక్కయ్యని ప్రేమించాడు...' ఇలా సాగుతుంది వారి కథనం. అంటే మాటలు కూడా సరిగా పలకని వయస్సులో ప్రేమకథలు చెప్పే స్థాయిలో ఉన్నారు ప్రస్తుతం పిల్లలు. దీనికి కారణాలు మనందరకూ తెలిసినవే.

ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న చిన్నారులకు మంచి కథలు కచ్చితంగా చెప్పి వారి ఎదుగుదలకు తోడ్పడాలి. వీరికి చెప్పాలంటే ముందుగా పెద్దలకు తెలిసి ఉండాలి. అందుకే ఇలాంటి కథా సాహిత్యాన్ని సృష్టించాలి.

మంచి కథలు లేని ఈ లోటును పూడ్చడానికే ఇటీవల బమ్మిడి సరోజిని, జగదీశ్వరరావు 'అమ్మ చెప్పిన కతలు' పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. వీటిలో అమ్మలూ, నాయనమ్మలూ, అమ్మమ్మలు చెప్పిన కథలను పొందుపరిచినట్లు రచయిత చెప్పారు. పెద్దవాళ్ళూ, పిల్లలూ కలిసి చదువుకోవలసిన కథలని కూడా వారే చెప్పారు. అయితే వచ్చీరాని ఇంగ్లీషు మీడియం చదువులలో కొట్టుకుపోతున్న పిల్లలు ఈ కథలు చదవలేరు. కాబట్టి పెద్దలే వీటిని చదివి పిల్లలకు చెప్పాలి. అందుకే ఈ పుస్తకం నా దృష్టిలో పెద్దలకు ముఖ్యంగా తమ పిల్లలలో స్వచ్ఛమైన 'తెలివి'నీ ఆలోచనా గుణాలను ప్రోదిచేయాలనుకునే తల్లిదండ్రులు తప్పకుండా చదివితీరాల్సిన పుస్తకం. ప్రతి ఇంటిలోనూ ఇది పెట్టుకుని పిల్లలకు మంచి కథలు అందించాల్సిన పుస్తకం.

పిల్లలకు ఆసక్తికరమైన, ఆనందాన్నిచ్చే కథలు ఇందులో 14 వరకూ ఉన్నాయి. ఒక్కొక్క కథ ఒక్కొక్క విషయాన్ని పిల్లలకు నచ్చే రీతిలో కొత్త విషయాలను తెలియజెప్పే రీతిలో ప్రత్యేకంగా ఉన్నాయి.

కథలను ప్రాంతీయ భాషల్లో అందించే పోకడ ప్రస్తుతం కొనసాగుతోంది. అదే కోవలో రాయలసీమ పల్లె ప్రాంతాల యాసలో ఈ పుస్తకంలోని కథలున్నాయి. పెద్దగా సాహిత్యంతో పరిచయంలేని తల్లిదండ్రులకు ఇది చదివి అర్థం చేసుకోవడానికి కొద్దిగా సమయం పడుతుంది. ఇంతమంచి కథలను కూర్చి, మంచి పేపర్‌లో చిన్నపిల్లలు 'హ్యాండిల్' చేసినా కూడా పాడవకుండా ఉండే పేపర్‌లో అచ్చువేసి, అందమైన బైండింగును చేసిన ప్రచురణకర్తలు కథలను కూడా అన్ని ప్రాంతాల వారూ చదువుకునే విధంగా 'సాధారణ' భాషలో ఇస్తే మరీ బాగుండేది. చదవగలిగే రాయలసీమేతర పిల్లలు సొంతంగా చదువుకునే వీలుకలిగేది. అందుకే ఇది పెద్దలు చదివి పిల్లలకు చెప్పే కథలని అంటున్నాను.

ఇలాంటి చిన్న విషయాలెలా ఉన్నా ప్రస్తుత కాలంలో వస్తున్న బాలసాహిత్యంలో మంచి పుస్తకంగా 'అమ్మచెప్పిన కథల'ను చెప్పుకోవచ్చు.

పుస్తకం క్వాలిటీ పరంగా చూస్తే దీనికి పెట్టిన వెల 95 రూపాయలను చాల తక్కువనే చెప్పాలి.

- వేదమాలిక



శ్రీవ్యాసం

రచన : డా॥ టి.శ్రీరంగస్వామి; **వెల** : 40/-; ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు, శ్రీలేఖ సాహితి, హెచ్.నెం.5-11-481, విద్యారణ్యపురి, హన్మకొండ, వరంగల్

గోదావరి

రచన : కొండవీటి త్రినాథ్; **వెల** : 60/-; ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీలు; గొల్లపూడి వీరాస్వామి సన్, కోటగుమ్మ, రాజమండ్రి.

※ గంగాధర్ వీర్ల

మౌనమే నీ భాష ఓ..మూగ మనసా.. అనే పాట పల్లవికి అక్షరాల సరిపోయే ప్రాపించిక కళ ఏదంటే మూకాభినయమన్నది నిర్వివాదాంశం. నాటకం, నాట్యం, సంగీతం ఇలా సర్వాంగ కళల సమాహారమైన మైమ్ కళలో ఒదగని 'రసం' లేదంటే అతిశయోక్తి కాదేమో?!. విశ్వజననీయమైన కళగా పరిఢవిల్లుతున్న మూకాభినయంలో అంతర్జాతీయ ప్రామాణికత సంతరించుకొని విశ్వవేదికపై ప్రపంచ రికార్డు నెలకొల్పిన 'మైమ్ కళాధర్' మరో అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే..

'కళాధర్' మరో ప్రపంచ రికార్డు



ఆగస్టు 24, ఆదివారం 2003వ సంవత్సరం.. వేదిక హైదరాబాద్ త్యాగరాయ గానసభ. ఆడిటోరియమంతా కిక్కిరిసిన ప్రేక్షకులు. ప్రేక్షకుల గుండె గది నిండా ఆశ్చర్యం, ఆనందం, ఉద్విగ్నత, స్వప్న విహారం..ఇలా అనేక భావాలమధ్య ఆడిటోరియమంతా 60 నిమిషాలపాటు శబ్దంలేని నివ్వెరపాటు. వెనువెంటనే కేరింతలు చప్పట్లు. ఒకగంటలో 240 అంశాలను మేళవించి మూకాభినయ ప్రదర్శన జరిపిన కళాధర్ మరోసారి ప్రపంచ రికార్డును స్థాపించాడు. గతంలో అంటే 1993వ సంవత్సరం వరంగల్‌లో 24 గంటల నిర్విరామ మూకాభినయ ప్రదర్శన ద్వారా లిమ్కా బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్ నెలకొల్పి మూకాభినయ కళలో తెలుగువారు తీసిపోరంటూ అంతర్జాతీయ కళాకారులకు సంకేతాలిచ్చిన కళాధర్ తాజా రికార్డ్‌తో నగరం మరోసారి పులకించింది. మాట, పాటలేకుండా సుమారు గంటపాటు ప్రేక్షకులను తన కళావిన్యాసంతో కట్టిపడేసిన కళాధర్ ప్రదర్శన అర్థవంతమైన కథాసంవిధానంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సన్నివేశాల పరంపరను పరికిస్తే... వివిధ వాయిద్యాలు అమ్మే దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేసే యువకుడి పూర్తి దినచర్యను మూకాభినయం ద్వారా అనుకున్న సమయానికన్నా ముందుగా అంటే 55 నిమిషాల్లోనే 240 విభిన్న అంశాలను జోడించి కళాధర్ పూర్తి చేయడం మరోవిశేషం. ప్రభాత సమయంలో నిద్రలేచింది మొదలు అతని ఇల్లు, రోడ్డు, బస్ స్టాప్, బస్ ప్రయాణం, హోటల్, పార్క్, థియేటర్‌లోని వివిధ ఘట్టాలు, చివరిగా అనుకోని అతిథిగా విచ్చేసిన వనితతో నర్తిస్తూ నిష్క్రమించేవరకూ ఆ యువకుని దైనిక చర్యలను సాక్షాత్కరింపచేసిన మైమ్ కళాధర్ ప్రముఖుల ప్రశంసలు పొందాడు. విలక్షణ కార్యక్రమాలకు రూపశిల్పిగా పేరు సంపాదించుకున్న ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ- మేజిక్ ఫన్ స్కూల్, కళాధర్ మైమ్ అకాడమీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాధర్ గురువు నటుడు జెన్నీ, హాస్యనటులు గుండు హనుమంతురావు, కె.కె. శర్మ తదితర కళాకారులు, ప్రముఖులు 'పెంటాస్టిక్ మైమ్ ప్రదర్శన' కార్యక్రమానికి విచ్చేసి కళాధర్ రికార్డ్ ప్రదర్శనకు సాక్ష్యంగా నిలిచారు. ఇప్పటికే రెండు అరుదైన ప్రపంచ రికార్డులను తన పేరిట రాసుకున్న కళాధర్ మూకాభినయ రంగంలో మరిన్ని రికార్డులు బద్దలు కొట్టాలని ఆశిద్దాం!!

మైమ్ కళాధర్ గురించి క్లుప్తంగా..

ప్రపంచ వ్యాప్తంగా భాషతో పనిలేకుండా అందరికీ అర్థమయ్యే కళగా భాసిల్లుతున్న మూకాభినయంలో మైమ్ కళాధర్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 5000 ప్రదర్శనలు పూర్తి చేశారు. 24 గంటల నిర్విరామ ప్రదర్శనతో లిమ్కా బుక్‌లో స్థానం దక్కించుకోవడంతోపాటు, ఒకగంటలో 240 అంశాలను ప్రదర్శించి తాజాగా మరో రికార్డును స్థాపించారు. టెక్నికల్ మైమ్ పేరుతో మొట్టమొదటి సారిగా పదహారుమంది మైమ్ కళాకారులతో కలసి గ్రూప్ మైమ్‌ను ప్రదర్శించిన ఘనత కళాధర్‌కే దక్కుతుంది. కళారత్న, కళాభిజ్ఞ, మూకాభినయ రత్న, విశ్వ కళారత్నలాంటి ఎన్నో బిరుదులను, సత్కారాలను కళాధర్ పొందారు. సినిమాల్లో కూడా నటుడిగా రాణిస్తున్న కళాధర్ కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సెక్టార్లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసముంటున్న కళాధర్ వృత్తి ఏదైనా నిత్య సాధన ప్రవృత్తి మాత్రం 'మూకాభినయమే'.

* పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

అనాథలం కాదు మేము...

రాత్రి పన్నెండు గంటలైంది.

గ్రూపు హౌసింగ్ అపార్టు మెంటులో లైట్లన్నీ ఆరిపోయి ఉన్నాయి. ఒక్క క్వార్టరులో మాత్రం లైట్లు ఉన్నాయి.

సంబాని శ్రీనివాసరావు, సరితా రాజేశ్వరి దంపతులు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. భవిష్యత్ అంతా అంధకారంగా కనిపిస్తున్న వారికి లైట్లను ఆర్పాలని లేదు.

అందుకే అర్థరాత్రి అయినా ఎడతెగని ఆలోచనలు. శ్రీనివాసరావు చేతిలో డాక్టరు రిపోర్టు కాగితాలు. అందులో హెచ్.ఐ.వి. పాజిటివ్ ఉన్నట్లు నివేదికలు... వాటిని చూస్తూ కన్నీరు కారుస్తున్నాడు శ్రీనివాసరావు.

"నాకు ఏ పాపం తెలీదు.. నమ్ము రాజేశ్వరీ!" ఆమె ఒడిలో తలపెట్టుకుని వెక్కివెక్కి ఏడ్చాడు.

రాజేశ్వరికి నోటమాట రావడం లేదు.

సాయంత్రం డాక్టరు ఇచ్చిన కాగితాలు... చెప్పిన మాటలు అన్నీ గుర్తుకు వస్తున్నాయి. ఇంటికి వచ్చే వరకూ మనసును ఉగ్గబట్టింది... తర్వాత మరి ఆగలేక పోయింది. తెరలు తెరలుగా దుఃఖం తన్నుకు వచ్చింది. శ్రీనివాసరావు పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

"క్షణక్షణం నరకం నేను భరించలేను.. ఈ వ్యాధి ముదిరితే ఎలా ఉంటుందో ఊహించగలను... అసలు ఎయిడ్స్ నాకు వచ్చిందంటే నమ్మలేకపోతున్నాను..." మనసు అట్టడుగు పొరల్లో ఘనీభవించిన దుఃఖం తన్నుకువస్తోంది.

"ఊరుకోండి.." అనాలన్న రాజేశ్వరి మనసులోని మాటలు నోటివరకూ వస్తున్నాయి... ఎలా ఊరడించను... ఏమని ఓదార్చను.." అంటూ అంతరాత్మ వెనక్కి లాగుతోంది.

మంచంమీద ఇద్దరు పిల్లలు భావనా సత్యమూర్తి, అజయ్ కుమార్ ఒకర్ని ఒకరు కరచుకుని పడుకున్నారు.

రాజేశ్వరి గతంలోకి వెళ్ళింది–

విశాఖపట్నం జిల్లా సుబ్బవరం ప్రాంతానికి చెందిన సంబాని శ్రీనివాసరావు పదేళ్ళ నుంచి పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విభాగంలో పార్టుటైం లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఏడేళ్ళక్రితం అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన సరితా రాజేశ్వరితో వివాహం జరిగింది. ఆమె సుజాతానగర్ ప్రాంతంలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. ఇద్దరూ ఉద్యోగస్తులు కావడంతో వేపగుంట ప్రాంతంలో గ్రూపు హౌసింగ్‌లో చేరి ఒక ఫ్లాటు స్వంతం చేసుకున్నారు. ఒక కుమార్తె... కుమారిడితో వారి జీవితం ఆనందంగా సాగిపోతోంది. అటువంటి తన జీవితంలో అపశ్రుతి ఎలా దొర్లింది? రాజేశ్వరి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు.

నాలుగేళ్ల క్రితం మధుమేహం వ్యాధి సోకింది. అప్పటి నుంచి క్రమం తప్పకుండా వైద్య చికిత్సలు, రక్త పరీక్షలు చేయించుకునే వాడు శ్రీనివాసరావు.

ఆ విధంగా పరీక్ష చేయించుకున్న సమయంలో హెచ్.ఐ.వి. పాజిటివ్ ఉందని బైట పడింది. ఎయిడ్స్ వ్యాధికి మందులేదు... నివారణ ఒక్కటే మార్గం' అన్న నినాదం గుర్తుకు వచ్చింది. దుఃఖం తన్నుకు వచ్చింది రాజేశ్వరికి.

"రాజేశ్వరీ! నేను బతకలేను... నా జీవితం నాశనం అయిపోయింది. ఏ పాపం చేయకపోయినా నింద పడింది" అన్నాడు.

"ఇతరులు వాడిన సిరంజిల వల్ల కూడా ఈ వ్యాధి సోకుతుంది. మీ మీద కాకపోతే ఎవరి మీద నమ్మకం ఉంటుంది?"

"నాకు బతుకుమీద ఆశ పోయింది. జీవించి ప్రయోజనం లేదు!" ఏదో ఆలోచన వచ్చిన వాడిలా కూర్చున్నవాడు లేచాడు. లోపలికి వెళ్ళి గదిలో ఉన్న పురుగుల మందును గబుక్కున తాగాడు.

శరీరం గిలగిలా కొట్టుకుంది. రాజేశ్వరి విసురుగా లేచి భర్తను పట్టుకుంది. రక్షించాలని ప్రయత్నించింది... అప్పటికే శ్రీనివాసరావు తలను వాల్చేశాడు.

శ్రీనివాసరావు చనిపోవడంతో రాజేశ్వరికి చెమట్లు పట్టాయి. భర్త లేకుండా బతకలేనని అనిపించింది. ఆ మర్నాడు పరామర్శలు... సానుభూతి వాక్యాలు అన్నీ గుర్తుకు వచ్చాయి. మనసు నిలవరించలేదు.

ఫోన్‌కు చీరను బిగించి మెడకు చుట్టుకుంది. టేబులు మీద నిల్చుని పక్కకు తన్నింది. మెడకు ఉరి బిగుసుకుంది. కాళ్ళు చేతులు గింజుకుని కళ్ళు తేలవేసింది. ఆమె ప్రాణం అనంతవాయువుల్లో కలిసిపోయింది.

ఏమీ తెలియని పిల్లలు అమాయకంగా నిద్రపోతున్నారు. ఆ అపార్టుమెంటు క్వార్టర్‌లో మాత్రం లైటు రాత్రంతా వెలుగుతూనే ఉంది.

* * *

వేపగుంట. గ్రూపు హౌసింగ్ క్వార్టర్‌లో సంబాని నారాయణమూర్తి, సత్యవతులు ఉంటున్నారు. సమయం నాలుగు గంటలు. స్కూలు విడిచిపెట్టే సమయం అయిందని పిల్లల కోసం ఎదురు చూస్తున్నారు.

3వ తరగతి చదువుతున్న పాప భావనా సత్యమూర్తి, ఎల్.కె.జి. చదువుతున్న అజయ్ కుమార్ రిక్షాలో దిగారు.

సత్యవతి గేటు బైటికి వచ్చి వారిద్దరిని దగ్గరకు తీసుకుంది. వారి చేతిలో పుస్తకాల సంచులు కేరేజి బేగులు పట్టుకుని నడిపించుకుని భర్త దగ్గరకు తీసుకువచ్చింది. పుస్తకాలను పక్కనపెట్టి – "బట్టలు మార్చుకుని రండి... టిఫిన్ పెడతాను" అంది.

నారాయణమూర్తి పిల్లలిద్దర్నీ బాత్‌రూములోకి తీసుకువెళ్ళి దగ్గరుండి స్నానాలు చేయించి తీసుకువచ్చారు.

సత్యవతి ఇద్దరికీ టిఫిన్ పెట్టింది.

తిన్న తర్వాత ఆడుకోవడానికి పక్క ఇంటికి పంపించింది. ఇద్దరు పిల్లలు గెంతుతూ బైటికి వెళ్ళిపోయారు.

"సత్యవతీ వీరిని చూస్తుంటే ఏమనిపిస్తోంది!"

"ఈ పిల్లలు గొప్ప సంతృప్తి నిస్తున్నారండీ! వీరు స్కూలుకు వెళ్ళిన సమయంలో ఒంటరితనం భరించలేకపోతున్నాను... టీవీలో సీరియళ్ళు చూడలేక చస్తున్నాను–"

నారాయణమూర్తి చిన్నగా నవ్వారు.

"మీకు ఎలా ఉంది?"

"నాకు అంతే.. పిల్లలతో గడపడం... పిల్లల్ని పెంచడం... వారితో ఆడుకోవడం ఎంతో బాగుంటుంది. అందుకే ఉదయం వారిని స్కూలుకు పంపేటప్పుడు, వారు సాయంత్రం ఇంటికి వచ్చేటప్పుడు వారిని స్వయంగా ఆహ్వానించాలని ఉంటుంది.... వారి మీద నాకూ ఎనలేని ప్రేమ పెరిగిపోయింది!"

"తాతయ్యా! తమ్ముడు ఆడుకుంటూ పడిపోయాడు!" భావన చెప్పింది.

భార్యాభర్తలిద్దరూ తుళ్లిపడ్డారు.

నారాయణమూర్తి పరుగు పరుగున పక్క ఫ్లాటులోకి వెళ్ళి ఏడుస్తున్న అజయ్‌కుమార్‌ను ఎత్తుకుని లోపలికి తీసుకు వచ్చాడు.

గుక్కపట్టిన బాబును దగ్గరికి తీసుకుని "దెబ్బ తగిలిందా... కన్నా!" అంటూ ఊరడించి జోకొట్టి ముద్దిచ్చి సత్యవతి లాలించింది.

భావన భయం భయంగా వారి దగ్గరకు చేరింది. "మనకి ఒకడే బాబు... వాడు లేడు... కాని వాడి ప్రతిరూపం ఈ పిల్లలున్నారు... వీరే ఇకపై మన పిల్లలు... వీరితో కొత్త జీవితం ప్రారంభిద్దాం!" నారాయణమూర్తి అనునయంగా చెప్పాడు.

సత్యవతి భర్త కళ్ళల్లోకి అనురాగంగా చూస్తూ ఉండిపోయింది. ●

CHENGESWARARAO COACHINGCENTRE

Beside 4th Town Police Station, VRC Centre,
Nellore. ✆ 2312717

GET OUR GUIDANCE TILL YOU GET YOUR SEAT

WE BEST COACHING FOR

MBA

MCA

BSRB

RRB

SSC

LIC

BCA

P.O's

Group-I, II & M.P.D.O's

HOSTEL FACILITY
IS AVAILABLE

Director
P. CHENGESWARA RAO

✻ కొండబాబు

సేవనం....

"... దొంగతనం జరిగిన ఆ ఇల్లంతా బీభత్సంగా ఉంది. దొంగల దాడిలో గాయపడిన ఇంటి యజమాని పరమేశ్వరరావు స్పృహ కోల్పోయాడు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో తెలిసిన వాళ్ళలాగా దొంగలు తలుపులు కొట్టారని, తలుపులు తీయగానే దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించి, తమ దగ్గర ఉన్న కర్రలతో కొట్టారని పరమేశ్వరరావు కొడుకు లోకేష్ పోలీసులకు చెప్పాడు. దొంగలు లిక్కర్ కూడా సేవించి ఉన్నారని వివరించాడు. సి.ఐ. షరీఫ్ కూడా చోరీ జరిగిన ప్రాంతాన్ని సందర్శించాడు.. దొంగతనాల నిర్మూలనకు చర్యలు తీసుకోవడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరాడు.

ఈ వార్తలు చదివిన సుబ్రహ్మణ్యం కొన్ని వాక్యాలను అండర్‌లైన్ చేసి స్నేహితుడు కైలాసం ముందు పెట్టాడు.

"ఏంటి? మళ్లీ భాషా తప్పిదాలు పట్టుకొచ్చావా?" ప్రశ్నించాడు కైలాసం.

"చూడవోయ్... పత్రికలలో పదేళ్ళుగా పని చేస్తున్న నీకే అంత ఖాతరీ లేకపోతే ఇంకా నిన్నామొన్నా ఫీల్డులోకొచ్చిన వాళ్ళకేం ఖాతరీ ఉంటుంది?"

"అదేదో ఆ తప్పులన్నీ నేనే చేసినట్లుగా అంటున్నావేమోయ్.. సరే ఇందులో నీ అభ్యంతరాలేమిటో చెప్పు."

చెప్పసాగాడు సుబ్రహ్మణ్యం.

"దొంగతనానికి, దోపిడీకి తేడా ఉంది. దొంగతనం అంటే యజమానికి జడుస్తూ, ఎవరికీ తెలియకుండా ఆస్తిని కాజేయడం.. దోపిడీ అంటే యజమానిపై దౌర్జన్యానికి పాల్పడి.. వారి ముందే కాజేయడం... ఈ వార్తలో జరిగింది దోపిడీ. కానీ దొంగతనమని రాశారు. ఇవేం రాతలోయ్.." గుక్కతిప్పుకోకుండా చెప్పాడు సుబ్రహ్మణ్యం.

"సరే... సరే... మిగతా తప్పులు కూడా చెప్పు."

"లిక్కర్ సేవించడమేమిటోయ్... లిక్కర్ అనే మాట బదులు మద్యం అని రాయొచ్చుగా. దాని కంటే పెద్ద తప్పిదం 'సేవనం'. తాగడం అనేది వాడుక. అవసరార్థం చేసేది తాగడం. సేవనం.. గ్రాంధికం. దీనిని విలాసంగా చేసే పనికి వాడాలి. దొంగలనుద్దేశించి చెప్పేటప్పుడు 'సేవించి' అనే గ్రాంధిక పదాన్ని వాడతారా ఎవరైనా?" అని ప్రశ్నించాడు సుబ్రహ్మణ్యం.

కైలాసం నవ్వాడు "నిజమే సుమీ... ఇంకా చెప్పు"

"విషం సేవించి ఆత్మహత్య, పురుగుల మందు సేవించి బలవన్మరణం... అని కూడా రాస్తున్న రాతలు మరీ కంపరం కలిగిస్తున్నాయి. చావడం కోసం విషం తాగడం, 'సేవనం' లాగా కులాసా విషయంగా కనిపిస్తోందా మీకు?" అని దండెత్తాడు సుబ్రహ్మణ్యం.

"బాబో... నేను రాయలేదు గానీ నీ బోధన బాగుంది... కొనసాగించు."

"దొంగతనాలు నిర్మూలించడం ఏమిటి కైలాసం? నిర్మూలనకు, నివారణకూ తేడా లేదా? నివారణ అంటే సమస్య తలెత్తక ముందే చేపట్టే చర్య. నిర్మూలన అంటే తలెత్తిన తర్వాత జరిగేది. రెంటినీ ఒకే అర్థంలోనూ..., ఒకదానికొకటిగానూ మనం వాడుతున్నాం... ఇలా రాస్తే కొత్త తరానికి భాషలోని స్పష్టత ఎలా అర్థమవుతుంది? పైగా వారిని తప్పుదారి పట్టించిన వారం కామా?" ఆవేదన వ్యక్తం చేశాడు సుబ్రహ్మణ్యం.

కైలాసం సుబ్రహ్మణ్యం వైపు ప్రశంసా పూర్వకంగా చూశాడు "నిజమే సుబ్బూ.. నీ ఆవేదన అర్థవంతమైనది.. శబ్దార్థాల సమ్మేళనమే భాష... ఉచ్ఛారణ, రచన స్పష్టంగా ఉండాల్సిందే.. లేకుంటే చాలా కోల్పోతాం" అన్నాడు.

"థ్యాంక్స్... ఇప్పటికైనా అర్థం చేసుకున్నావ్"

"ఇవే కాదు... నువ్వు చెప్తుంటే గుర్తుకొస్తున్నాయ్... విస్తరించిన, వ్యాపించిన, జన్మదినం, జయంతి, బెదిరింపు, హెచ్చరిక, అపూర్వం, అనూహ్యం, అడుగుజాడల్లో, చెప్పుచేతల్లో... ఇలా అనేక పదాలను అర్థం పర్థం లేకుండా వాడేస్తున్నారు మా వాళ్ళు కొందరు" అన్నాడు కైలాసం.

అతనివైపు ఆసక్తిగా చూశాడు సుబ్రహ్మణ్యం. ●

పాఠక స్పందన

యురేనియం ప్రాజెక్టును వ్యతిరేకించాలి

ఆగస్టు 24 ఆదివారం అనుబంధంలోఇచ్చిన వ్యాసం ఆసక్తికరంగా వుంది. యురేనియం వల్ల ఏర్పడే సమస్యల గురించి, గత ప్రాజెక్టుల వల్ల తలెత్తిన సమస్యలపైనా చక్కని వివరణ ఇచ్చారు. ప్రపంచానికి ఎంతో ఉపయోగపడే ఈ యురేనియం వల్ల అంతకంటే ఎక్కువ వినాశనం జరుగుతుందనుకున్నప్పుడు దాని ప్రత్యామ్నాయానికే అవకాశం ఇవ్వాలి. వాతావరణ కాలుష్యం, సాగర్ జలాల కాలుష్యంతో ఉన్న సమస్యలకు తోడు రాష్ట్రానికి కొత్త సమస్యలు తెచ్చి పెట్టినట్లవుతుంది. కావున ఈ ప్రాజెక్టును వ్యతిరేకించడమే సమంజసం. వ్యాస రచయితకు అభినందనలు. అలాగే ఆరోగ్యం శీర్షిక ఎంతో ఉపయుక్తంగా ఉంది. 'మనోజ్‌రావుగారి ఐదుకోట్ల దేశభక్తి' వ్యాసం బావుంది.

– **కొమ్మారెడ్డి లలిత**, పెదవడ్లపూడి, గుంటూరు

ఆద్యంతం ఆసక్తి దాయకం

ఆగస్టు 17వ తేదీ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన కవర్‌స్టోరీ 'పరిశోధనల వేదిక అంటార్కిటికా' ఆద్యంతం ఆసక్తితో చదివింప చేసింది. అంటార్కిటికాకు సంబంధించిన రహస్యాలు తెలుసుకొని ఆశ్చర్యపోయాం. అంటార్కిటికా ఖండంలో వున్న నీరు అత్యంత స్వచ్ఛమైనదని, ఎన్నో సంవత్సరాలు గడిచినా ఆ నీరు స్వచ్ఛంగానే ఉందని చదివి విస్తుపోయాం. ఓజోన్ పొరకు సంబంధించి, మంచులోకి డ్రిల్లింగ్ చేసి పరిశోధనలు నిర్వహించడానికి 12 దేశాలు కలిసికట్టుగా ఉండడం (వివిధ పరిశోధనా కేంద్రాలు నిర్మించుకొని) అభినందనీయం. భారత్ కూడా శాశ్వత పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పుకొని విశేష కృషి జరపడం హర్షణీయం.

– **ఎం.డి.ముస్తఖిమ్**, కొల్లాపూర్, మహబూబ్‌నగర్‌జిల్లా

– **నవభారతి హైస్కూల్ స్టాఫ్**, చొప్పదండి, కరీంనగర్

నాట్య కళకే వన్నె తెచ్చిన శిరీష

17 ఆగస్ట్ 2003 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో కళాసాహితి శీర్షికన ప్రచురించిన వ్యాసం బాగుంది. తన నాట్యాభినయంతో ఎంతోమంది నాట్య ప్రియులను శిరీష ఆకట్టుకోవడం హర్షణీయం. ఆమె తన నాట్యంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తున్నాను.

– **మేడూరి సత్యనారాయణ**, తిరువూరు, కృష్ణాజిల్లా

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా

అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు

అర్ధసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761,
మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, **website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com**

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది

ఫో
క
స్

ఓహో గులాబి బాలా!
అందాల ప్రేమ మాలా!!

ఫొటో : నరహరి